

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

సోమవారం | 19 | జనవరి | 2026 | పేజీలు : 18




## దక్షిణాది కుంభమేళా

# మేడారం జాతర



నా చివరి శ్వాస వరకు గుర్తుండే క్షణం

గుడి లేని తల్లులకు గుండె నిండా కొలుచుకునే అతి పెద్ద గిరిజన జాతర

కుంభమేళా స్థాయిలో మేడారం జాతరను ఘనంగా నిర్వహిస్తాం

జాతర నాటికి మేడారం అభివృద్ధి పనులు పూర్తి

తల్లుల ఆశీర్వాదంతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ప్రజా ప్రభుత్వం : సీఎం రేవంత్ రెడ్డి

**సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, జనవరి 18, మేజర్ న్యూస్:** దక్షిణాది కుంభమేళా మేడారం జాతర అని , మేడారం జాతరను కుంభ మేళా స్థాయిలో ఘనంగా నిర్వహిస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఆదివారం మేడారం లో నిర్వహించిన బహిరంగ సభ లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ గుడి లేని తల్లులను గుండె నిండా కొలుచుకునే తెలంగాణ అతి పెద్ద గిరిజన జాతర మేడారం జాతర అని అన్నారు. ధీరత్వమే దైవత్వంగా మారిన చారిత్రక సత్యం మేడారం మహోత్సవం అని పేర్కొన్నారు. కాకతీయుల కత్తికి ఎదురు నిలిచిన ధీర వనితలు సమ్మక్క సారలమ్మలు అని తల్లుల ఆశీర్వాదంతో రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని తెలిపారు. మేడారం అభివృద్ధి చేయడం నా అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు మిగతా 2లో..



### జాతరకు వచ్చేభక్తులకు సురక్షితంగా సౌకర్యవంతమైన దర్శనం కల్పించాలి

సమ్మక్క-సారలమ్మ మహా జాతర భద్రతా ఏర్పాట్లపై డీజీపీ సమీక్ష

జాతర బందోబస్తు ఏర్పాట్ల పై డిజిపికి వివరించిన ములుగు జిల్లా ఎస్పీ

వనదేవతలకు మొక్కులు

2 లో

## మున్సిపల్ ఎన్నికలు

# కేబినేట్ గ్రీన్ సిగ్నల్






# మున్సిపల్ ఎన్నికలు కేబినేట్ గ్రీన్ సిగ్నల్



సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, జనవరి 18, మేజర్ న్యూస్, మేడా రం వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఆదివారం జరిగిన రాష్ట్ర మంత్రి మండలి సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. వీలైనంత తొందరగా మున్సిపల్ ఎన్నికలకు వెళ్లాలని రాష్ట్ర మంత్రి వర్గం నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో పదవీ కాలం ముగిసిన 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లలో 2996 వార్డులు, డివిజన్లలో ఎన్నికలు జరపాల్సి ఉందని, డెడికేటెడ్ కమిషన్ నివేదిక ప్రకారం రిజర్వేషన్ల ప్రక్రియ కూడా పూర్తి అయిందని అందుకే ఫిబ్రవరి లోనే మున్సిపల్ ఎన్నికలకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని కేబినేట్ నిర్ణయం తీసుకుంది. ఫిబవరిలో రంజాన్, శివరాత్రి పండుగలు ఉన్నందున ఎన్నికల ప్రక్రియ కు ఇబ్బంది లేకుండా ఎన్నికల షెడ్యూల్ రూపొందించుకోవాలని కేబినెట్ అధికారులకు సూచించింది. 2, 2027 జూలై 27 ఆగస్టు 3 వరకు గోదావరి పుష్కరాలు బాసర నుంచి భద్రాచలం వరకు రాష్ట్రంలో గోదావరి పరివాహక ప్రాంతంలో ఉన్న అన్ని ప్రధాన ఆలయాలు , పురాతన ఆలయాల అభివృద్ధి చేసేందుకు త్వరలో కేబినెట్ వేయాలని నిర్ణయం తీసుకుంది. బాసర నుంచి భద్రాచలం వరకు ఒక సర్క్యూట్ ను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని నిర్ణయం తీసుకుంది. దేవాదాయ , రెవెన్యూ , అటవీ, పర్యాటక , పురాతత్వ శాఖల సంయుక్తంగా డిటేయిల్ రిపోర్ట్ తయారు చేయాలని అధికారులను ఆదేశించింది. మార్చి 31 నాటికి ఒక సమగ్ర ప్రణాళికను రూపొందించాలని సీఎం ఆదేశించారు.



# దక్షిణాది కుంభమేళా మేడారం జాతర

మొదటి పేజీ తరువాయి..

వంద రోజుల్లో రాతి కట్టడాలతో తల్లుల ప్రాంగణాన్ని అభివృద్ధి చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. జాతర నాటికి మేడారం అభివృద్ధి పనులు



పూర్తి చేస్తామని ఇది నాకు అరుదైన అవకాశమన్నారు. జీవితంలో ఏం చేశామని వెనక్కి తిరిగి చూసుకుంటే గిరిజనుల కోసం సమ్మక్క సారలమ్మ ఆలయాన్ని అభివృద్ధి చేశామని గర్వంగా చెప్పుకుంటా అని అన్నారు. మేడారం జంపన్న వాగులో నిరంతరం నీరు పారిస్తామని , రామప్ప, లక్నవరం నుంచి జంపన్న వాగుకు నీరు తరలిస్తామన్నారు. నేడు ఉంద





యం సమ్మక్క, సారక్క ఆలయాలను ప్రారంభించుకుని భక్తులకు అంకితం చేస్తామని తెలిపారు. మేడారం జాతర ను కుంభ మేళా స్థాయిలో ఘనంగా నిర్వహిస్తామన్నారు. ఆనాడు ఫిబ్రవరి 6, 2023 న ప్రజా కంతక పాలనను గద్దె దించాలని ఇక్కడి నుంచే పాదయాత్ర ప్రారంభించానని తల్లుల ఆశీర్వాదం తో రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు. అనంతరం మంత్రులు ప్రసంగించారు.



# జాతరకు వచ్చే భక్తులకు సురక్షితంగా సౌకర్యవంతమైన దర్శనం కల్పించాలి

## సమ్మక్క-సారలమ్మ మాహా జాతర

## భద్రతా ఏర్పాట్లపై డీజీపీ సమీక్ష

## జాతర బందోబస్తు ఏర్పాట్ల పై

## డిజిపికి వివరించిన ములుగు జిల్లా ఎస్పీ


## వనదేవతలకు మొక్కులు



తాడ్వాయి జనవరి 18మేజర్ న్యూస్ సూర్య : మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతర సందర్భంగా చేపట్టిన భద్రతా (బందోబస్తు) ఏర్పాట్లపై తెలంగాణ రాష్ట్ర డీజీపీ శ్రీ శివధర్ రెడ్డి ఐపీఎస్ మేడారంలోని పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ను సందర్శించి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జాతరకు సంబంధించిన భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, భక్తుల రద్దీ నియంత్రణ, సమ్మక్క సారలమ్మ ఊరేగింపు మార్గాలు తదితర అంశాలపై అధికారులతో విస్తృతంగా చర్చించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్లో ఏర్పాటు చేసిన రియల్ టైమ్ మ్యాప్స్, సీసీటీవీ పర్యవేక్షణ వ్యవస్థల ద్వారా అధునాతన డ్రోన్ టెక్నాలజీ ద్వారా పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించారు.ములుగు జిల్లా ఎస్పీ కేకన్ సుధీర్ రామనాథ్ జాతర సందర్భంగా అమలు చేస్తున్న భద్రతా ప్రణాళికలు, పోలీసు బలగాల మోహరింపు, ట్రాఫిక్ డైవర్షన్ ప్లాన్, అత్యవసర పరిస్థితుల నిర్వహణపై



డీజీపీకి వివరించారు.జాతరకు వచ్చే భక్తులకు సురక్షితమైన,



సౌకర్యవంతమైన దర్శనం కల్పించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని డిజిపి అధికారులకు సూచించారు. అనంతరం సమ్మక్క సారలమ్మ, గోవిందరాజు , పగిడిద్ద రాజులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించారు.ఈ కార్యక్రమంలో ఐజీ మల్టీ జోన్-1 చంద్రశేఖర్ రెడ్డి ఐపీఎస్, అంబర్కిషోర్ ఝా ఐపీఎస్,వరంగల్ సీపీ సన్ప్రీత్ సింగ్ ఐపీఎస్,కరీంనగర్ సీపీ గౌస్ ఆలమ్ ఐపీఎస్,మహబూబాబాద్ ఎస్పీ శబరిష్ ఐపీఎస్, భూపాలపల్లి ఎస్పీ సిరిసెట్టి సంకీర్త్ ఐపీఎస్,డీసీపీ శ్రీ అంకిత్ ఐపీఎస్,శివం ఉపాధ్యాయ ఐపీఎస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు



మంగపేట, జనవరి 18, సూర్య (మేజర్ న్యూస్) : ములుగు జిల్లా మంగ పేట మండలంలో మాజీ ముఖ్య మంత్రి, టిడిపి పార్టీ వ్యవస్థాపకులు నంద మూరి తారక రామారావు( సీనియర్ ఎన్ టి ఆర్) 30వ వర్ధంతి వేడుకలను మండల కమ్మ సంఘం నాయకులు, ఎన్టీఆర్ అభిమానులు, టీడీపీ పార్టీ అభిమానుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యంగా మండల కేంద్రంలోని గంపోనిగూడెంలో ఎన్ టి ఆర్ చిత్ర పటానికి మరియు వాడగూడెంలో గల ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించా రు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా శ్రీ గణపతి దేవ కాకతీయ కమ్మ సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు సూరపనేని నాగేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ మంగపేట మండల అధ్యక్షుడు భవనం శ్రీనివాసరెడ్డి హాజరై మాట్లాడుతూ నిరుపేదల ఆరాధ్యుడు ఎన్టీఆర్ అని, తెలుగు జాతి ఔన్నత్యాన్ని, ఖ్యాతిని ప్రపంచం నలుమూలలా చాటి చెప్పిన మహానీయుడని కొనియాడారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడి, పేద ప్రజల కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసిన ఘనత ఎన్టీఆర్ కే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో శ్రీ గణపతి దేవ కాకతీయ కమ్మ సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు సూరపనేని నాగేశ్వరరావు, కమ్మ సంఘం నాయకులు, టీడీపీ నాయకులు, ఎన్టీఆర్ అభిమానులు కొత్త గోపాల్ రావు, కొత్త శ్రీనివాసరావు, భవనం శ్రీనివాసరెడ్డి, జాగర్లమూడి నాగేశ్వర రావు, నర్ర శివప్రసాద్, ఎల్వీజీ.నాయుడు, వల్లెపల్లి శివప్రసాద్, తోట రమేష్, నల్లూరి పద్మారావు, బండ్ల మధు ప్రసాద్, మోర్తాల భాస్కరరెడ్డి, పోతుమర్తి రమేష్, దూళిపాల విజయ్, పోలిన హరిబాబు, యడ్లపల్లి నాగేశ్వర రావు, సోంపల్లి రామకోటేశ్వర రావు, గంటా రామారావు, నల్లూరి పేరయ్య, కంచర్ల రాంబాబు, పాలేటి ఆంజనేయులు, పొన్నం రాంబాబు సోలిపురం కుమారస్వామి రెడ్డి, యర్రం నరేందర్రెడ్డి, పాద ధర్మతేజ, కాకర్ల శ్రీనివాసరావు, గోదా శ్రీనివాసరెడ్డి, కాండ్రు నాగేశ్వరావు , ముళ్ళపూడి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పరామర్శించిన పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు, మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా

పరకాల ,జనవరి 18, మేజర్ న్యూస్ సూర్య: పరకాల మున్సిపల్ పరిధిలోని





కాంగ్రెస్ పార్టీ 20వ వార్డు అధ్యక్షులు బొచ్చు సాల్మన్ తల్లి బొచ్చు కొమురమ్మ సంవత్సరీక కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు, మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు బొచ్చు శ్రీనివాస్, బొచ్చు జెమిని, రేండ్ల సంపత్, రమణాచారి, రామకృష్ణ, రఘు, దేవరాజ్, కన్నయ్య, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## జఫర్ ఘడ్ వారియర్స్ జట్టు ప్రైజ్ మనీ మా ఇల్లు ప్రజాదరణ ఆశ్రమానికి విరాళం

### ట్రోఫీ కప్ ను గ్రామపంచాయతీకి అందజేత



జఫర్ ఘడ్, జనవరి 18 మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా జఫర్గడ్ క్రికెట్ అసోసియేషన్ తరపున నిర్వహించిన మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ లో విజేతగా నిలిచిన జఫర్గడ్ వారియర్ జట్టు తమకు వచ్చిన ప్రైజ్ మనీ 15, 116 రూపాయలను రేగడి తండా శివారులో గల మా ఇల్లు ప్రజాదరణ ఆశ్రమ పిల్లలకు విరాళంగా అందించారు. అదేవిధంగా ట్రోఫీ కప్పును గ్రామపంచాయతీకి సర్పంచ్ కుల్ల మోహన్ రావు అందించారు. ఈ సందర్భంగా అనాథ పిల్లలకు విరాళంగా అందించిన వారియర్ జట్టును గ్రామస్తులు స్థానిక సర్పంచ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జట్టు సభ్యులు. మాజీ సర్పంచ్ నర్సింగం పాల్గొన్నారు.



# స్వర్గీయ నందమూరి తారక రామారావు 30 వర్ధంతి

### తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తాళ్లూరి లక్ష్మణరావు

వెంకటాపురం నూగూరు జనవరి 18 సూర్యా మేజర్ న్యూస్: ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో వెంకటాపురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తాళ్లూరి లక్ష్మణరావు ఆధ్వర్యంలో వేపచెట్టు సెంటర్లో గల స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి వర్ధంతి సందర్భంగా పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి జోహార్ ఎన్టీఆర్ నినాదాలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అప్పట్లో తెలుగుదేశం పార్టీ స్థాపించిన 9 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం వారి మీద ప్రజలకు నేను ఉన్నానని భరోసా ఇచ్చిన ఏకైక వ్యక్తి ఎన్టీ రామారావు.









ఆయన లేకపోవడం చాలా బాధాకరం. తెలుగువారిని ప్రపంచానికి పరిచయం చేసిన వ్యక్తి. నాయకు లు, కార్యకర్త లు ప్రజల గుండెల్లో ఊపిరిగా ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండలప్రధాన కార్యదర్శి జెమిడి రామారావు పార్టీ సీనియర్ నాయకులు ఆలోక సంజీవ రావు ఆత్మకూరి పట్టాభి రామారావు బొల్లి శ్రీరామ్మూర్తి కేతినేని శ్రీనివాసరావు నల్లూరి నరసింహమూర్తి టిఆర్ఎస్ సీనియర్ నాయకులు వేల్పూర్ లక్ష్మీనారాయణ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి తోట మల్లికార్జున గారు నల్లూరు వెంకన్న బాబు గుర్రం పుల్లారావు బ్రహ్మయ్య వేమన సుధీర్వేములపల్లి కొండలరావు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి ఘన స్వాగతం పలికిన నాయిని



## వరంగల్ పశ్చిమంలో కీలక రోడ్లు భవనాల అభివృద్ధిపై ప్రత్యేక సమీక్ష

హనుమకొండ టౌన్, జనవరి 18 ,మేజర్ న్యూస్ సూర్య: మేడారంలో ఆదివారం నిర్వహించనున్న కాబినెట్ సమావేశం, ఆలయ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాల నిమిత్తం హనుమకొండకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి హనుమకొండ లోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డితో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి సంబంధించిన పలు కీలక రోడ్లు, భవనాల అభివృద్ధి పనులపై ప్రత్యేకంగా చర్చించారు. నియోజకవర్గంలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారం, ప్రధాన రహదారుల విస్తరణ, అంతర్గత రోడ్ల అభివృద్ధి, ప్రభుత్వ భవనాల నిర్మాణం, పెండింగ్లో ఉన్న రోడ్డు పనుల వేగవంతం వంటి అంశాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. మేడారం జాతర ప్రపంచ ప్రఖ్యాత గిరిజన జాతరగా గుర్తింపు పొందిందని, అలాంటి పవిత్ర కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తూ కాబినెట్ సమావేశాన్ని మేడారంలో నిర్వహించడం చారిత్రాత్మక నిర్ణయమని ఎమ్మెల్యే నాయిని అన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ప్రతిపాదిత అభివృద్ధి పనులను ప్రాధాన్యతా క్రమంలో చేపడతామని, అవసరమైన నిధులు మంజూరు చేసి పనులు వేగవంతం చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు ఇనగాల వెంకటరామ్ రెడ్డి, మాజీ డిసిసి అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ వరద రాజేశ్వరరావు, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## ఈవీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన సోదా

పరకాల, జనవరి 18, మేజర్ న్యూస్ సూర్య: ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర పాలక మండలి సభ్యులు,కాంగ్రెస్ పార్టీ పిసిసి జనరల్ సెక్రెటరీ ఈవి శ్రీనివాస్ పుట్టినరోజు సందర్భంగా ఆదివారం పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు, పరకాల మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ వారిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బిల్లా రమణ రెడ్డి, జె డబ్ల్యూఎంసి కార్పొరేటర్ రాం ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సృజన్, న్యాయవాది అజయ్ కుమార్, మునిగంటి విష్ణువర్ధన్ రమణ చారి తదితరులు పాల్గొన్నారు.





## సిఎస్ ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్



హనుమకొండ, జనవరి 18 ,మేజర్ న్యూస్ సూర్య: క్యాబినెట్ సమావేశంలో పాల్గొనడానికి మేడారం చేరుకునే క్రమంలో ఆదివారం హనుమకొండలోని ఎన్ఐటి అతిథి గృహానికి చేరుకున్న రాష్ట్ర చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు ను వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.

## సిఎస్ ను మర్యాదపూర్వకంగా కలిసిన బల్దియా కమిషనర్



వరంగల్ టౌన్, జనవరి 18 ,మేజర్ న్యూస్ సూర్య: క్యాబినెట్ సమావేశంలో పాల్గొనడానికి మేడారం చేరుకునే క్రమంలో ఆదివారం హనుమకొండలోని ఎన్ఐటి గెస్ట్ హౌస్ కు చేరుకున్న రాష్ట్ర చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు ను మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసిన బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్.

## డిజిపిని మర్యాద పూర్వకంగా కలిసిన వరంగల్ సిపి



హనుమకొండ, జనవరి 18, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ మామూనూర్ నాల్గవ పటాలంలో అధికారులు, సిబ్బంది కోసం నూతనంగా నిర్మించిన గృహ సముదాయంతో పాటు బ్యాట్మెంటన్ క్రీడ ఆడిటోరియాన్ని ప్రారంభించేందుకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర పోలీస్ డిజిపి బి. శివధర్ రెడ్డిని ఆదివారం వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మర్యాద పూర్వకంగా కలుసుకొని మొక్కను అందజేశారు. డిజిపిని కలసినవారిలో వరంగల్ కమిషనరేట్ డీసీపీలు అంకిత్ కుమార్, రాజమహేంద్ర నాయక్, దార కవిత, మామూనూర్ ఏసీపీ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# సమ్మక్క సన్నిధిలో క్యాబినెట్ సమావేశం




## చరిత్రలో తొలిసారిగా హైదరాబాద్ దాటి నిర్వహించిన క్యాబినెట్ మీటింగ్

ములుగు సూర్య ప్రతినిధి, జనవరి 18 (మేజర్ న్యూస్ సూర్య ): గిరిజనుల ఆరాధ్య దైవమైన సమ్మక్క-సారలమ్మ సన్నిధిలో తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ సమావేశం నిర్వహించడం ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర రాజకీయ చరిత్రలో అపూర్వ ఘట్టానికి నాంది పలికారు. హైదరాబాద్ను దాటి తొలిసారిగా మేడారంలో క్యాబినెట్ భేటీ జరగడం చారిత్రక నిర్ణయంగా నిలిచింది. గిరిజన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకైన మేడారంలోనే ప్రభుత్వ అత్యున్నత సమావేశం జరగడం ద్వారా గిరిజన సమాజానికి ప్రభుత్వం ఇచ్చిన గౌరవం స్పష్టంగా ప్రతిబింబించింది. ఈ సమావేశంలో రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం, ప్రజలకు సంబంధించిన కీలక అంశాలపై విస్తృతంగా చర్చించినట్లు సమాచారం. గతంలో ఒక్కరో ఇద్దరో మంత్రులు మేడారం జాతరను పర్యవేక్షించి జాతర నిర్వహణను కొనసాగించేవారు ముఖ్యమంత్రి జాతరకు ముందుగా తల్లులకు మొక్కులు సమర్పించుకోవ డం బంగారం తులాభారం వేయించుకోవడం జరిగేది, కానీ మొట్టమొదటిసారిగా మేడారంలో క్యాబినెట్ సమావేశం నిర్వహించడంతోపాటు ముఖ్యమంత్రి సమ్మక్క సారక్క తల్లుల సన్నిధిలో నిద్ర చేయడం చరిత్రలో నిలిచిపోయే ఘట్టం. గతంలో నక్సల్స్ కు కంచుకోటగా ఉన్న మేడారం పరిసర అడవుల్లో నేడు ఏకంగా క్యాబినెట్ సమావేశం పెట్టి ముఖ్యమంత్రి నిద్రించే స్థాయికి మేడారాన్ని తీర్చిదిద్దడంలో అటు పోలీస్ ఇటు సీతక్క కృషి అద్భుతం అనిర్వచనీయం. క్యాబినెట్ సమావేశం నిర్వహించడం గిరిజనులకు గౌరవం ఇవ్వడంతో పాటు నక్సల్స్ కోటలో దట్టమైన అడవుల మధ్య ఉన్న మేడారం జాతరలో క్యాబినెట్ సమావేశం నిర్వహించి ములుగు జిల్లా నక్సల్స్ ఫ్రీ ప్రాంతంగా, అభివృద్ధి చెందుతున్న ప్రాంతంగా ప్రపంచ దృష్టిని ఆకర్షించే అవకాశం ఉంది. ఏది ఏమైనా క్యాబినెట్ సమావేశాన్ని మేడారంలో నిర్వహించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చరిష్మాను తెలంగాణ ప్రజలకు చాటిచెప్పారు.

## బాధ్యతలను భుజాలపై వేసుకొని నడిపించిన సీతక్క క్యాబినెట్ సమావేశ నిర్వహణలో కీలక పాత్ర

సమ్మక్క సన్నిధిలో జరిగిన చారిత్రక క్యాబినెట్ సమావేశాన్ని విజయవంతంగా నిర్వహించడంలో మంత్రి సీతక్క కీలక భూమిక పోషించారు. లక్షలాది భక్తులు తరలివచ్చిన జాతర వాతావరణంలోనూ ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా భద్రత, సమన్వయం, ఏర్పాట్ల బాధ్యతలను ఆమె స్వయంగా భుజాన వేసుకొని ముందుండి నడిపించారు. క్యాబినెట్ సభ్యులు, ఉన్నతాధికారుల సమన్వయంతో సమావేశాన్ని సజావుగా నిర్వహించడంపై అధికార వర్గాలు సీతక్కను ప్రత్యేకంగా అభినందించాయి. ఈ సమావేశం రాష్ట్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.






# మేడారంలో మంత్రులతో సీఎం ఫోటో

మేడారం , జనవరి 18, మేజర్ న్యూస్, మేడారం పర్యటనలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి తన మంత్రి వర్గ సహచరులతో కలిసి ప్రత్యేకంగా ఫోటోలు దిగారు. చారిత్రాత్మక క్యాబెనెట్ భేటీ నిమిత్తం హరిత హోటల్ కు చేరుకున్న సందర్భంగా డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క, ఇతర మంత్రులతో కలిసి ఆయన ఫోటోలు దిగారు. సీఎం రేవంత్ రెడ్డి మంత్రులతో మేడారంలో మంత్రి వర్గ సమావేశం నిర్వహించడం తో మేడారంలో పండుగ వాతావరణం నెలకొంది.





## మేడారం లో సమ్మక్క-సారలమ్మ తల్లులను దర్శించుకున్న ఇనగాల



హనుమకొండ టౌన్, జనవరి 18, మేజర్ న్యూస్ సూర్య: మేడారం లో సమ్మక్క-సారలమ్మ వనదేవతలను వరంగల్ కూడా చైర్మన్, హనుమకొండ



డిసిసి అధ్యక్షులు ఇనగాల వెంకట్రామిరెడ్డి ఆదివారం దర్శించుకుని ఎత్తు బంగారాన్ని సమర్పించారు. ప్రత్యేక పూజలు నిర్వహించి, గద్దెల వద్ద మొక్కలను చెల్లించుకున్నారు. వనదేవతల ఆశీస్సులతో ఉమ్మడి వరంగల్ జిల్లా, పరకాల నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.

## మంత్రులను కలిసిన ట్రస్ట్ బోర్డ్ చైర్ పర్సన్,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



తాడ్వాయి జనవరి 18మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని మేడారంలో సమ్మక్క సారలమ్మ గోవిందరాజు, పగిడిద్ద రాజు గద్దెల పునర్ ప్రతిష్టాపన ప్రారంభోత్సవానికి వచ్చిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని ఆదివారం సాయంత్రం మేడారం ట్రస్ట్ బోర్డ్ చైర్ పర్సన్ ఇరుప సుకన్య సునీల్ దొర కలిసి పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దేవేందర్ ముదిరాజ్, మేడారం సర్పంచ్ పీరీల భారతి వెంకన్న,మాజీ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ లచ్చు పటేల్, మాజీ పిఎసిఎస్ సొసైటీ చైర్మన్ పులి సంపత్ గౌడ్,సమ్మక్క పూజారి స్వామి, మ్యూజియం క్యూరావేటర్ కురుసం రవి ,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి న్యాయం చేయాలి

### బాట కోసం బలైన మొగిలిచర్ల లచ్చవ్వ

### కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి డిమాండ్

కమలాపూర్ జనవరి 18 మేజర్ న్యూస్ సూర్య : కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన మొగిలిచర్ల లచ్చవ్వ కబ్జాకు గురైన తమ ఇంటి బాట కోసం 45 రోజులుగా పోరాడుతూ శనివారం రోజున ఆకస్మికంగా మృతి చెందగా బాధిత కుటుంబాన్ని కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి, సావిత్రిభాయి పూలే మహిళ సంఘం నాయకులు ఆదివారం కలిసి పరామర్శిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల క్రితం బాధిత కుటుంబం పై దాడిచేసి దౌర్జన్యంగా ఇంటిబాటను కబ్జా చేసిన విషయంలో న్యాయం చేయమని మండల తాసిల్దార్, మండల పంచాయతీ ఆఫీసర్, జిల్లా కలెక్టర్, పోలీస్ అధికారులు,నియోజకవర్గ ఎమ్మెల్యే ను కలిసి న్యాయం చేయమని వేడుకున్నా న్యాయం జరగకపోగా ఒక ప్రాణమే బలి కావలసిన పరిస్థితి వచ్చిందన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉన్న ఏ సంస్థ గాని ఏ ఒక్క అధికారి గాని ప్రజా ప్రతినిధి గాని బాధిత కుటుంబానికి న్యా యం చేయకపో వడం చాలా శోచనీయమన్నారు. ఇంటి బాటను కబ్జా చేసిన నిందితులు ఈరోజు హా యిగా తిరుగుతున్నారని అన్నారు. బాధితులు మాత్రం ప్రజాస్వామ్యం మీద నమ్మకంతో అనేక కష్టనష్టాలను ఎదుర్కొంటూ ,భవిషత్తుపై భరోసాతో మొగిలిచర్ల లచ్చవ్వ కుటుంబం న్యాయం జరుగుతుం దనే ఆశతో పోరాడుతున్నారని తెలిపారు. 45 రోజులుగా పోరాడినా ఎవరూ స్పందించకపోవడంతో మొగిలిచర్ల లచ్చవ్వ ఇంటిబాట కోసం ఆఖరికి తన విలువైన ప్రాణాలను బలిపెట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సభ్య సమాజంలో ఒక్కరూ కూడా స్పందించ లేదంటే ఈ గ్రామంలో మానవతావాదులు, ప్రజాస్వామిక వాదులు ఎవరూ లేరా అనే సందేహం కలుగుతుందన్నారు. ఇప్పటికైనా మొగిలిచర్ల లచ్చవ్వ కుటుంబానికి ఇంటి బాటను పునరుద్ధరించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి నాయకులు బండారి లక్ష్మయ్య, ఆల్ ఇండియా కన్వీనర్, కందిక కోమల,గుండె ప్రమోద్, జనగామ జిల్లా కన్వీనర్,సుచరణ్, విద్యార్థి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# బీజేపీ విజయానికి ఏకతాటిపై నిలవాలి




### బిజెపి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ కాళీ ప్రసాద్ రావు

పరకాల, జనవరి 18, మేజర్ న్యూస్ సూర్య: పరకాల మున్సిపాలిటీలో బీజేపీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా కార్యకర్తలు, నాయకులంతా ఏకతాటిపై నిలబడి పనిచేయాలని బీజేపీ కాంటెస్టెంట్ ఎమ్మెల్యే, రాష్ట్ర నాయకులు డాక్టర్ కాళీ ప్రసాద్ రావు పిలుపునిచ్చారు. ఆదివారం పరకాల పట్టణ బీజేపీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ అధ్యక్షతన నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పరకాల పట్టణంలో బీజేపీకి పూర్వం నుంచే బలమైన ప్రాబల్యం ఉందని, పరకాల అంటేనే బీజేపీ అనే స్థాయిలో పార్టీకి గుర్తింపు ఉందని తెలిపారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించి చైర్మన్ పదవిని కైవసం చేసుకోవాలని ఆకాంక్షించారు.ఎప్పటినుంచో ఎదురు చూస్తున్న మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రతి కార్యకర్త తానే అభ్యర్థినన్న భావనతో పనిచేయాలని సూచించారు. బీజేపీ అభ్యర్థి గెలిస్తే అది ఒక్కరి విజయం కాదని, కార్యకర్తలందరి విజయమేనని పేర్కొన్నారు. పార్టీ బలోపేతా నికి ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ ప్రజల్లో బీజేపీ విధానాలను తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. సమావేశంలో కాచం గురు ప్రసాద్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ పి జయంత్ లాల్, పరకాల పట్టణ ప్రధాన కార్యదర్శి సంఘ పురుషోత్తం, మాజీ ప్రజా ప్రతినిధులు చందుపట్ల రాజేందర్ రెడ్డి ,కొలనుపాక భద్రయ్య ,బెజ్జంకి పూర్ణ చారి సిరంగి సతీష్ కుమార్ ,మార్త రాజభద్రయ్య , దర్నా నారాయణ దాసు, బండి రవి ,దగ్గు విజేందర్ రావు ,ఎర్ర రామన్న ,పాలకుర్తి తిరుపతి ,బాసాని సోమరాజు ,మేకల రాజవీరు ,మిడిదొడ్డి నరేష్ ,ఆకుల రాంబాబు ,దంచనాల కిరణ్, వేముల సదారాణి ,వెలిశెట్టి శారద, ఆకుల రాంబాబు ,కానుగుల గోపీనాథ్, మెంతుల సురేష్, పాలకుర్తి ప్రతాప్ ,పైండ్ల రంజిత్, గాజుల రంజిత్, బూత్ అధ్యక్షులు మరాఠీ నర్సింగ్, ఆకుల శ్రీధర్, ముత్యాల దేవేందర్, దాసరి వెంకన్న ,తడక విక్రం, వెనిశెట్టి రాజేష్, తడక విక్రమ్ ,ఉడుత చిరంజీవి, దామ సతీష్ ,వెల్దండి హేమంత్ ,సారంగ నరేష్ ,సంగా నరేష్, పల్లె బోయిన భద్రయ్య, సాదా మధుకర్, కృపెందర్ రెడ్డి ,మేకల ప్రవీణ్, బీరం రాజిరెడ్డి, సారంగా నరేష్, వేముల అశోక్, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కొనసాగుతున్న శుభాకాంక్షల పత్రాల పంపిణీ



స్టేషన్ ఘనపూర్, జనవరి18,మేజర్ న్యూస్(సూర్య): స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటి కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఛాగల్,తాటికొండ గ్రామంలో ఆదివారం వరుసగా నాలుగవ రోజు గృహజ్యోతి, వ్యవసాయ విద్యుత్ వినియోగదారులకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గృహ జ్యోతి పథకం వినియోగ దారులకు నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశానుసారం,(ఏఈ) ఆపరేషన్ (ఎన్పిడిసిఎల్) స్టేషన్ ఘనపూర్ టౌన్ పగిడి ముంతల శంకర్ పర్యవేక్షణలో ఆదివారం సంక్రాంత్రి శుభాకాంక్షల పత్రాలను అందజేయడం జరిగింది.ఈ కార్యక్ర మంలో లైన్ ఇన్స్పెక్టర్ వడ్డేపల్లి యాదగిరి,లైన్మెన్ వాసం శ్రీధర్,ఎండి అన్వర్ పాషా, యుగేందర్,దేవి సురేందర్ రెడ్డి,అసిస్టెంట్ లైన్మెన్ ఊరడి నాగరాజు,అన్మ్యాండ్ వర్కర్ బత్తుల రాజు,యార రాజేందర్,స్పాట్బిల్ రీడర్ సింగపురం కుమార్,యార కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సమస్యల పరిష్కారానికి పోరాడండి

### అనునిత్యం ప్రజల మధ్యలో ఉండండి

### వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని బీఆర్ఎస్ కార్పొరేటర్లకు ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్



హనుమకొండ టౌన్, జనవరి 18 మేజర్ న్యూస్ సూర్య: స్థానిక సమస్యల పరిష్కారానికి పోరాడాలని మాజీ ప్రభుత్వ చీఫ్ విప్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. ఆదివారం బాలసము ద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో కార్పొరేట ర్లతో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల హయాంలో ఓరుగల్లు నగరానికి అనేక కేంద్ర రాష్ట్రాల నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేయడం జరిగిందని అన్నారు. గ్రేటర్ వరంగల్ పరిధిలో అంతర్గత రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ నిర్మాణాలు, పార్కులు, కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం కోసం కోట్లాది నిధులను వెచ్చించడం జరిగిందని తెలిపారు రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో గ్రేటర్ వరంగల్ కు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా చేసింది ఏమీ లేదని విమర్శించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరైన నిధులతోనే ఇప్పటివరకు అభివృద్ధి పనులు చేశారని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో కార్పొరేషన్ వేదికగా స్థానిక సమస్యల పరిష్కారాన్ని కోసం పోరాడాలని సూచించారు.నగరవాసులకు తాగునీరు సక్రమంగా అందేలా చూడాలని, పారిశుద్ధ్యం, వీధి దీపాల నిర్వహణ, స్థానిక మౌలిక వసతులు కల్పనలో ఎటువంటి అంతరాయాలు, లోపాలు లేకుండా చూసుకోవాలని సూచించారు. అనునిత్యం ప్రజల మధ్యలో ఉండే, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండే నాయకులను ప్రజలు ఎల్లప్పుడూ గుర్తుపెట్టుకుంటారని తెలిపారు. ప్రతిపక్ష పార్టీ ప్రతినిధులుగా ప్రజా సమస్యలపై పోరాడితే ప్రజల నుంచి ఆదరణ తప్పకుండా ఉంటుందని, సమస్యలు సైతం పరిష్కారం అవుతాయన్నారు.మున్సిపల్ ఎన్నికలకు సమాయత్తం అవుదామని పిలుపునిచ్చారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చాటుతామని విశ్వాసం వ్యక్తం చేశారు. గ్రేటర్ వరంగల్ మేయర్ రిజర్వేషన్ ఖరారైన విషయంపై చర్చించారు. మున్సిపల్, గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ వైపు నిలుస్తారన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. గ్రేటర్ వరంగల్ మేయర్ పీఠాన్ని కైవసం చేసుకునేందుకు కృషి చేద్దామని అన్నారు. సమావేశంలో కార్పొరేటర్లు బొంగు అశోక్ యాదవ్, చెన్నం మధు, సంకు నర్సింగరావు, సోదా కిరణ్, ఇమ్మడి లోహిత రాజు, నాయకులు సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఆత్మీయ అభినందన సభ

## సభలో నూతనంగా ఎన్నికైన సర్పంచులను, ఉపసర్పంచులను సన్మానించిన బీసీ జేఏసీ నేతలు ముఖ్య అతిథిగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

జనగామ జిల్లా సూర్య ప్రతినిధి డిసెంబర్ 18 మేజర్ న్యూస్): జనగామ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ అభినందన సభకు ముఖ్య అతిథిగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న హాజరయ్యారు. ఈ సభ ముఖ్య ఉద్దేశానుసారం ఇటీవల కాలంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులను మరియు ఉపసర్పంచులను బీసీ జేఏసీ ఆధ్వర్యంలో తీన్మార్ మల్లన్న వారిని సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ రాష్ట్రంలో కుక్కలకు, పందులకు లెక్కలు ఉన్నాయి, కానీ బీసీలు ఎంతమంది ఉన్నారో లెక్కలు లేవు, జనగామలో చెరువులో చేపల లెక్కలు ఉన్నాయి కానీ అవే చేపలు పట్టే ముదిరాజ్ సోదరుల లెక్కలు లేవు అంటూ ప్రభుత్వ విధానాలను తీవ్రంగా విమర్శించారు. తాను కులగణన గణాంకాలు అడిగితే ఎమ్మెల్సీ అయిన తనకే సమాధానం ఇవ్వడం లేదని, కారణం ప్రభుత్వం మనది కాదని వ్యాఖ్యానించారు. పార్టీల బీ–ఫారాలు మీ దగ్గర ఉండవచ్చు కానీ ఓట్లు మా బీసీల దగ్గరే ఉన్నాయి, ఇది ఎవ్వరూ మర్చిపోవద్దు అని హెచ్చరించారు. ఇప్పటికీ కంట్రోల్ బియ్యం తిని జీవనం సాగిస్తున్న బీసీలు రాష్ట్రంలో లక్షల సంఖ్యలో ఉన్నారని, దీనికి పాలకులే బాధ్యులని అన్నారు. బీసీలకు జరుగుతున్న అన్యాయం ఎమ్మార్పీఎస్ నాయకులు బయటపెట్టే వరకు మనకే తెలియని పరిస్థితి ఉందని ఆవేదన



వ్యక్తం చేసిన మల్లన్న , బీసీలు రాజకీయంగా చైతన్యం అవుతూ పార్టీలు మారడం కూడా నేర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఇటీవలి కాలంలో ఒక్క రెడ్డి మంత్రి లేకుండా ముగ్గురు బీసీ బిడ్డలు మంత్రులయ్యేలా చేసినది బీసీ చైతన్యమేనని చెప్పారు. ఓటు విలువపై మాట్లాడుతూ, వెయ్యి రూపాయలతో రెడ్డి ఓటు కొనలేరు, వాళ్లు అమ్మరు. మరి మన ఓటుకు విలువ లేదా? మనం కూడా ఓటు అమ్ముకోకుండా ఉండలేమా? అని ప్రశ్నించారు. 42 శాతం రిజర్వేషన్ అమలుకాదని అసెంబ్లీ సాక్షిగా చెప్పిన





మాటలే నిజమయ్యాయని గుర్తు చేశారు. నేను బ్రతికి ఉన్న చివరి నిమిషం వరకు బీసీల కోసం దమ్ము, ధైర్యంతో పోరాటం చేస్తాను అని స్పష్టం చేసిన ఆయన, రాష్ట్రంలో 13 లక్షల 20 వేల రెడ్డి జనాభాకు 45 మంది ఎమ్మెల్యేలు ఉండగా, 60 శాతం బీసీలకు కేవలం 20 మంది మాత్రమే ఎమ్మెల్యేలు ఉండటం ఘోర అన్యాయమని అన్నారు. ప్రభుత్వ పథకాలలో ఖర్చు చేసే డబ్బంతా మన శ్రమ, మన రక్తం, మన సంపదేనని పేర్కొన్నారు. అలాగే బీసీ డిక్లరేషన్ పేరుతో 20 వేల కోట్లు ఖర్చు చేస్తామని చెప్పి, కేవలం 2 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేయడంపై మండలిలో ప్రశ్నించగా ఎవరూ స్పందించలేదని విమర్శించారు.గ్రామస్థాయిలో సర్పంచ్లకు పూర్తి అధికారాలు ఉన్నాయని, తమ గ్రామాల అభివృద్ధికి ధైర్యంగా నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు.రాష్ట్రంలో ఉన్న 28 టోల్ గేట్లు రెడ్డి వర్గాల వేనని, ఇది అధికార అసమానతకు నిదర్శనమని అన్నారు. డా. బిఆర్. అంబేడ్కర్ తన కుటుంబాన్ని త్యాగం చేసి హక్కులు కల్పించినందువల్లే మీరు సర్పంచ్ పదవిలో ఉన్నారని గుర్తు చేశారు. రెడ్డిలు సర్పంచ్ నామినేషన్లు వేయడానికి భయపడటం మీ బీసీ చైతన్యానికి నిదర్శనం,ఈ వేదిక నుంచే బీసీ ఎమ్మెల్యేను పుట్టిస్తాం అని మల్లన్న ప్రకటించారు. సభకు హాజరైన ప్రతి బీసీ సర్పంచ్ను గౌరవించుకుంటున్నామని తెలిపారు. మన బీసీల కోసమే తెలంగాణ రాజ్యాధికార పార్టీ వచ్చింది. మీరు ఏ పార్టీలో ఉన్నా, సమయం వచ్చినప్పుడు కలుద్దాం, నిలుద్దాం, గెలుద్దాం. అప్పటివరకు మీకు ఏ కష్టం వచ్చినా బీసీ జేఏసీ, తెలంగాణ రాజ్యాధికార పార్టీ, తీన్మార్ మల్లన్న మీకు అండగా ఉంటారు అని హామీ ఇచ్చారు. అలాగే బీసీల ఆత్మగౌరవానికి ప్రతీకగా 'జనం జనం' గీతం ఉందని, అదే బీసీల ఆత్మగౌరవ గీతమని అన్నారు. ఈ సభ బీసీల్లో రాజకీయ చైతన్యాన్ని మరింత పెంచిందని, రాబోయే రోజుల్లో బీసీ రాజ్యం దిశగా అడుగులు పడతాయని పాల్గొన్న నాయకులు అభిప్రాయపడ్డారు. పెద్ద సంఖ్యలో బీసీ ప్రజలు, ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





## కాలినడకన జంపన్న వాగుకు వెళ్లిన సీఎం

మేడారం, జనవరి 18, మేజర్ న్యూస్: సీఎం రేవంత్ రెడ్డి మేడారంలో కాలినడకన పర్యటించి పనుల పురోగతిని సమీక్షించారు. హెలికాప్టర్ దిగిన వెంటనే ఆయన నేరుగా జంపన్న వాగు వద్దకు చేరుకుని , భక్తుల సౌకర్యార్థం నిర్మించిన స్నానాల ఘట్టాలను పరిశీలించారు. అక్కడి నుండి హరిత గెస్ట్ హౌస్ వరకు నడుచుకుంటూ వెళ్తూ మార్గ మధ్యంలో కొత్తగా ఏర్పాటు చేసిన ఐలాండ్ లను , ఆదివాసీల సంస్కృతిని ప్రతిభింబంచే కళాఖండాలను అసక్తిగా తిలకించారు.

## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లో భారీ చేరికలు

### సర్పంచ్ తో సహా పలు వార్డు సభ్యులు చేరిక కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పరిపాలన తోనే భారీ చేరికలు ఎమ్మెల్యే దొంతి



చెన్నారావుపేట జనవరి 18 మేజర్ న్యూస్ సూర్య: చెన్నారావుపేట మండల సూర్యాపేట తండా లో బి ఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ ఆధ్వర్యంలో ఆదివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగాయి..స్థానిక సర్పంచ్ పీరి తో సహా పలు వార్డు సభ్యులు కాంగ్రెస్ లో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో చేరారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పత్తల పెట్టిన సంక్షేమ పరిపాలనతోనే పార్టీలో చేరికలు అధికమయ్యాయని. కాంగ్రెస్ ఎప్పుడు పేద ప్రజల పక్షపాతి అని అన్నారు. కాంగ్రెస్ లో చేరిన వారిలో వార్డు సభ్యులు రమేష్, మానస,బుజ్జి,కవిత, ఉప సర్పంచ్ లక్ష్మణ్,వెంకటేష్, చందు, శ్రీను, శివ,సుధాకర్, దేవ్ సింగ్,సుధాకర్, బాలాజీ లు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు...ఈ కార్యక్రమం లో సర్పంచ్ ధార రంజిత్, మాజీ సర్పంచ్ కిషన్ నాయక్, ఉప సర్పంచ్,మండల యువజన కాంగ్రెస్ అద్యక్షుడు బండి హరీష్, మార్కెట్ డైరెక్టర్ చీర అశోక్ తదితరులు పాల్గొన్నారు..

# గ్రానైట్ లారీలా రాకపోకలు ప్రయాణికులకు ఇబ్బందులు


తొర్రూర్ జనవరి 18 మేజర్ న్యూస్ (సూర్య) : తొర్రూర్ పట్టణ కేంద్రం నుండి గ్రానైట్ లారీలు ఖమ్మం వరంగల్ జాతీయ రహదారిపై ఇష్టారాజ్యంగా రాకపోకలు కొనసాగిస్తుంటే పట్టణ కేంద్రంలో ఉన్న వాహనదారులు పాదాచారులు అనేక ఇబ్బందులకు లోనవుతున్నారు. గ్రానైట్ లారీలు ఇష్టానుసారంగా అతివేగంతో ప్రయాణించడం మూలంగా గతంలో డివైడర్లను ఢీ కొట్టి ప్రమాదాలకు గురైన సంఘటనలు ఉన్నాయి. ఈ లారీలు ఓవర్ లోడ్ తో రహదారులపై ప్రయాణించడం మూలంగా పట్టణ కేంద్రంలో డివైడర్ ఉండడం మూలంగా రహదారి ఇరుకుగా మారడంతో ప్రయాణికుల భద్రత గాలిలో దీపంగా మారింది. పట్టణంలో ఈ గ్రానైట్ లారీల వల్ల ఏ ప్రమాదం



ఎప్పుడు పొంచి ఉందో అంటూ స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ గ్రానైట్ లారీల డ్రైవర్లు ఇష్టానుసారంగా పగలు రాత్రి అనే తేడా లేకుండా



ఖమ్మం వరంగల్ జాతీయ రహదారిపై ప్రయాణించడం శోచనీయాంశంగా మారింది. దీని మూలంగా ఓవర్ స్పీడ్ తో లారీ డ్రైవర్లు ప్రయాణించి డివైడర్లను ఢీ కొట్టి రోడ్డు పక్కన ఉన్న ఇళ్లల్లోకి కూడా దూసుకుపోయిన సంఘటనలు అనేకంగా ఉన్నాయి. గతంలో మడూరు గ్రామం వద్ద, ఇంటిలోకి దూసుకుపోయి ఓ వృద్ధ మహిళ మృతి చెందింది, తొర్రూర్



బస్టాండ్ సిగ్నల్ సమీపంలో డివైడర్ ని ఢీ కొట్టి గ్రానైట్ బండలు రోడ్డుపై పడి ప్రజా జీవనానికి అంతరాయంగా మారింది, మాటేడు సమీపంలో గొర్రెల పై నుండి దూసుకుపోయింది. ఇలా చెప్పుకుంటూ పోతే సంఘటనలు కోకొల్లలు. కానీ ఆర్టీఏ అధికారుల మొద్దు నిద్ర వేయడం లేదని, అధికారుల నిర్లక్ష్యమూలంగా ఓవర్ లోడ్ తో గ్రానైట్ ను అక్రమంగా తరలిస్తున్నారని, ఆరోపణలు లేకపోలేదు. కావున జిల్లా ఉన్నతాధికారులు ఈ గ్రానైట్ లారీల పై ప్రత్యేక నిఘ ఏర్పాటు చేసి ప్రజా ఆవాసాల గుండా ప్రయాణించే గ్రానైట్ లారీల డ్రైవర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిరంతరం చేపట్టి ఓవర్ స్పీడ్ గ్రానైట్ లారీలను సీజ్ చేయాలని స్థానిక పట్టణ ప్రజలు కోరుతున్నారు.



## మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి, సీఎస్ రామకృష్ణారావు లను మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్



హనుమకొండ, జనవరి 18, మేజర్ న్యూస్ సూర్య: మేడారంకు వెళ్లేందుకు హైదరాబాద్ నుంచి బయలుదేరిన రాష్ట్ర రోడ్లు , భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి మార్గమధ్యంలో హనుమకొండ ఆర్, బి గెస్ట్ హౌస్కు చేరుకున్నారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మంత్రిని మర్యాద పూర్వకంగా కలసి పూలమొక్క అందించి సాదరంగా స్వాగతం పలికారు. అదేవిధంగా వరంగల్ ఎన్ఐటీ గెస్ట్ హౌజ్కు చేరుకున్న రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు ను కూడా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదివారం మర్యాద పూర్వకంగా కలసి పూలమొక్క అందించి ఘన స్వాగతం పలికారు. అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే నాయిని, కుడా చైర్మన్ ఇనగాల



హనుమకొండ, జనవరి 18, మేజర్ న్యూస్ సూర్య: శ్రీ భద్రకాళి అమ్మవారిని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కుడా చైర్మన్, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామిరెడ్డి ఆదివారం దర్శించుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# సిఎం కు స్వాగతం పలికిన మంత్రుల బృందం




తాడ్వాయి జనవరి 18మేజర్ న్యూస్ సూర్య : మేడారం సమ్మక్క సారలమ్మ ఆలయ పునరుద్ధరణ (ప్రారంభోత్సవం) సందర్భంగా మేడారం చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి శ్రీ బట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కొండా సురేఖ, తదితరులకు స్వాగతం పలికిన కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ధనసరి సీతక్క, అడ్లూరి లక్ష్మణ్, విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాశ్ రెడ్డి, దొంతి మాధవ రెడ్డి, డాక్టర్ మురళి నాయక్, యశస్విని రెడ్డి, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, స్టేట్ ఫైనాన్స్, ఆయిల్ ఫెడ్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, జంగా రాఘవరెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, ఐటిడిఏ పి.ఓ. చిత్రా మిశ్రా, తదితరులున్నారు.మొదట సిఎం పోలీసులు గౌరవ వందనం స్వీకరించారు.మేడారం పోలీస్ కమాండ్ కంట్రోల్ లో సీసీ కెమెరాల అనుసంధానం, డ్రోన్ కెమెరాల పనితీరు పర్యవేక్షిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పరిశీలించారు. మేడారం మహా జాతర భద్రతా ఏర్పాట్ల వివరాలు సిఎం అధికారులను అడిగి తెలుసుకుంటున్నారు. సీసీ కెమెరాలు, ఎఐ టెక్నాలజీ పనితీరును ముఖ్యమంత్రికి పోలీస్ ఉన్నతాధికారులు వివరించారు.

# మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి ఘన స్వాగతం పలికిన ఇనగాల

హనుమకొండ టౌన్, జనవరి 18, మేజర్ న్యూస్ సూర్య: మేడారం జాతర సందర్భంగా ఆదివారం మేడారంలో నిర్వహించనున్న కాబినెట్ సమావేశం, ఆలయ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాల నిమిత్తం హనుమకొండకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డితో కలిసి వరంగల్ కూడా చైర్మన్, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రాంరెడ్డి హనుమకొండ లోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో మాజీ డిసిసి అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ వరద రాజేశ్వరరావు, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







# ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు



స్టేషన్ ఘనపూర్, జనవరి 18,మేజర్ న్యూస్(సూర్య): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 30 వ వర్ధంతి సందర్భంగా తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకుడు భైరపాక ప్రభాకర్ ఆధ్వర్యంలో వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని గవర్నమెంట్ హాస్పిటల్ లో ఎన్టీఆర్ చిత్రటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అదేవిధంగా ఆసుపత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించి విద్యావంతులైన పేదలను నాయకులుగా చేయడం జరిగిందన్నారు. అంతేకాకుండా పేదలకు రెండు రూపాయలకు కిలో బియ్యం, పక్క ఇండ్లు, ప్రతి గ్రామానికి సీసీరోడ్లు, నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి స్కూల్ భవనాలు, వాటర్ ట్యాౌకులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మహిళలను ఐక్యం చేసి మహిళా సంఘాలు స్థాపించి వారికి గ్యాస్ సిలిండర్లు ఇచ్చిన ఘనత ఆయనకు దక్కుతుందన్నారు. మహిళలు వంటింటికే పరిమితం కాకుండా రాజకీయాల్లోకి రావాలని వారిని ప్రోత్సహించడం జరిగిందన్నారు. ఇలా అనేక సంక్షేమ పథకాలు నిర్వహించిన చరిత్ర తెలుగుదేశం పార్టీతో పాటు ఎన్టీఆర్ దేనని చెప్పటంలో ఎటువంటి సందేహం లేదని అన్నారు. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని పార్టీలనాయకులలో ఎక్కువమంది తెలుగుదేశం పార్టీ నుంచి వచ్చిన వారేనని పేర్కొన్నారు. ఆ మహానుభావుని వర్ధంతి సందర్భంగా ఆయన సేవలను గుర్తు చేసుకుంటూ ఘన నివాళి అర్పిస్తున్నట్లు తెలియయజేశారు.

ఈ కార్యక్రమంలో బత్తిని ఎల్లయ్య గౌడ్, స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ సీనియర్ నాయకులు సంజీవ, వెంకటేష్, మండల కమిటీ నాయకులు రవి,బిక్షపతి, గ్రామ కమిటీ నాయకులు అశోక్, చిన్న పెండ్యాల గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్, కుమారస్వామి, సిద్ధి రాములు తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ పనులను ప్రారంభించిన సర్పంచ్

మహాదేవపూర్. జనవరి 18 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని ఎడపల్లి గ్రామ పంచాయితీ పరిధిలో ఆదివారం ఉపాధిహామీ పనులను గ్రామ సర్పంచ్ మోతే నీలారాణి సాంబయ్య ప్రారంభించారు. గ్రామంలో ఉపాధి హామీ పనులు ప్రతి కుటుంబానికి కల్పిస్తామని ఆమె అన్నారు. ఉపాధి హామీ పనులల్లో భాగంగా ఊర చెరువులో చేపల పెంపకానికి శ్రీకారం చుట్టారు. మన చెరువులో చేపల పెంపకం ద్వారా వచ్చే ఆదాయం గ్రామ అభివృద్ధి కి ఉపయోగపడుతాయని సర్పంచ్ నీలారాణి సాంబయ్య అన్నారు. గ్రామంలో ఉపాధికల్పించడమే లక్ష్యంగా పనిచేస్తామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలోఉప సర్పంచ్ రాజ మద్దుల కృష్ణ,వార్డు సభ్యులు, జేఈ శ్రీనివాస్, టెక్నీకల్ ఆసిస్టెంట్ కిరణ్, ఫీల్ ఆసిస్టెంట్ రాజశేఖర్, ప్రజలు పాల్గొన్నారు.

## వెలమ సంక్షేమ సంఘం 2026 క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



కాటారం, జనవరి 18, మేజర్ సూర్య న్యూస్ : వెలమ సంక్షేమ సంఘం ముద్రించిన క్యాలెండర్ ను భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ఆవిష్కరించారు. ఆదివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో వెలమ సంక్షేమ సంఘం నాయకులు పాల్గొని ఎమ్మెల్యే చేత ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ వెలమ సంక్షేమ సంఘం రాజకీయంగా ఎదగాలని సామాజిక కార్యక్రమాలను విస్తృత పరచాలని అన్నారు. రాజకీయ ఉన్నతికి సమిష్టిగా పాటుపడాలని కోరారు. ఈ సమావేశంలో వెలమ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బెల్లంకొండ మనోహర్ రావు, ఉపాధ్యక్షులు ఆయిలినేని నవీన్ రావు, ప్రధాన కార్యదర్శి జనగాం కరుణాకర్ రావు, కొలుగురి సంజీవరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న ఆదివాసీ గిరిజనుల విభిన్న కళరూపాలు



తాడ్వాయి జనవరి 18మేజర్ న్యూస్ సూర్య : మేడారంలో సమ్మక్క సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజుల గద్దెల పునః ప్రతిష్టాపన ప్రారంభం వేడుకలకు ముఖ్యమంత్రి ఎనుములరేవంత్ రెడ్డి రాకను పురస్కరించుకొని ఆదివారం సాయంత్రం ఐ అండ్ పి ఆర్ ఆద్వర్యంలో వివిధ రకాల కళా కారులు గుస్సాడి,కోయ నృత్యం,లక్ష్మీ దేవర,రేలా కోయ, కొమ్ము కోయ, కోయ సన్నాయి మేళం తదితర రంగాలలో నైపుణ్యంతో కూడిన నాట్యం నృత్య ప్రదర్శనలు నిర్వహించారు.ఈ ఆట పాటలు భక్తులను అలరించాయి.





## యువత క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు

### గణపురం సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్

### క్రికెట్ క్రీడల్లో గెలుపొందిన విజేతలకు బహుమతుల ప్రధానం



గణపురం రూరల్, జనవరి 18 మేజర్ న్యూస్ సూర్య: యువత క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని గణపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ అన్నారు. సంక్రాంతి పర్వదినం సందర్భంగా గణపురం మండల కేంద్రంలో నిర్వహించిన క్రికెట్ క్రీడల్లో గెలుపొందిన జట్లకు సర్పంచ్ దంపతులు బహుమతులు ప్రధానం చేశారు. క్రికెట్ టోర్నమెంట్ విజేతగా నిలిచిన గణపురం 11 జట్టు కి ట్రోఫీ ని సర్పంచ్ రాధిక శ్రీనివాస్≂అందజేయగా రన్నర్ గా నిలిచిన రాయల్ రైజర్స్ కి ట్రోఫీ ని గణపురం ఉపసర్పంచ్ ఓరుగంటి కృష్ణ గౌడ్ అందజేశారు.అనంతరం నగదు బహుమతులు గణపురం 11 జట్టు కు రూ.5016 పెరుమాండ్ల కుమారస్వామి గౌడ్ జ్ఞాపకర్థం రాయల్ రైజర్స్ జట్టు కి రూ.2016 లను సూర్యదేవర ప్రకాశం గుప్తా జ్ఞాపకర్థం అందజేశారు.స్పెషల్ ప్రైజ్ రూ. 2016 లను గోరంట్ల పూర్ణచందర్ అందజేశారు. ఈ కార్యక్రమం లో క్రీడాకారులు సాయి వర్ధన్, హఫీజ్, ఇమ్రాన్, అఖిల్, సురేందర్, వాజిత్, రాకేష్, వహీద్,తరుణ్, ముజ్జు, కార్తీక్, వెంకటేష్, సోన్ను,పాషా సాజిత్, రోహన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గణపురంలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

### ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసిన టిడిపి మండల అధ్యక్షుడు గణేష్



గణపురం రూరల్ జనవరి 18 మేజర్ న్యూస్ సూర్య: తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి నందమూరి తారక రామారావు ఎన్టీఆర్ 30వ వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం గణపురం మండల కేంద్రంలోని ఎన్టీఆర్ విగ్రహానికి టిడిపి మండల అధ్యక్షులు ఆర్ పి గణేష్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేసి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కటుకూరి రాధిక శ్రీనివాస్, ఉప సర్పంచ్ ఓరుగంటి కృష్ణ గౌడ్, మాజీ ఎంపిపి వడ్లకొండ నారాయణ గౌడ్, మండల అధికార ప్రతినిధి మామిండ్ల మల్లికార్జున్ గౌడ్, సోషల్ మీడియా ఇంచార్జ్ జోడు ప్రదీప్ ముదిరాజ్ నాయకులు ముప్పిడి శంకర్, తక్కల్లపల్లి దేవేందర్రావు, సల్వాది సదయ్య,బోల్ల శ్రీకాంత్ ముదిరాజ్, బొడిగె శివ, మచ్చిక రక్షిత్ తదితరులు పాల్గొన్నారు.



# క్రీడా పోటీల విజేతలకు బహుమతుల పంపిణీ

పర్వతగిరి( జనవరి 18) సూర్య న్యూస్: సంక్రాంతి పండుగ సందర్భంగా అన్నారం షరీఫ్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా వాలీబాల్, షటిల్ ,జూనియర్ కబడ్డీ జూనియర్ షటిల్ ,గత మూడు రోజుల నుండి పల్లవి మోడల్ స్కూల్ గ్రౌండ్ లో నిర్వహించారు. ఇట్టి పోటీలో గెలుపు పొందిన వారు మొదటి బహుమతి వాలీబాల్ రూ 3016/ గొడుగు రమేష్ టీం, రెండో బహుమతి రూ 2016/





బుర్ర యాకయ్య టీం , షెటిల్ మొదటి బహుమతి రూ 2016/దురిశెట్టి శివ టీం, రెండో బహుమతి రూ 1016/ మోటపోతుల సాయిరాం టీం,జూనియర్ కబడ్డీ మొదటి బహుమతి రూ 1016/భాష బోయిన సాయి గణేష్ టీం , రెండవ బహుమతి రూ 516/ ఎస్.కె సమీర్ టీం ,షటిల్ జూనియర్ టీం మొదటి బహుమతి రూ 516/ వల్లాల అజయ్ టీం, రెండో బహుమతి రూ 216/కనుకుట్ల అభిరామ్ టీం లకు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో క్యాష్ ఇట్టి క్యాష్ ప్రైజ్ ను గ్రామ సర్పంచ్ గాడి పెళ్లి మహేందర్, ఉపసర్పంచ్ గొడుగు యాకాంత, వార్డు సభ్యులు గాడి పెళ్లి రాజబాబు బత్తిని జలంధర్, దొంత మాల పవన్ కళ్యాణ్, సుర మంగమ్మ, ముంజంపల్లి నాగరాజు, రాపోలు అనిత, కొండేటి కొమురమ్మ, పస్తం రాధిక, భాషబోయిన రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి మోహినోద్దీన్, ద్వారా అందించారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ నాయకులు, యువజన సంఘాలు, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.



# మల్లారం లో స్మారకార్థం క్రికెట్ టోర్నమెంట్



## ప్రారంభించిన సర్పంచ్ మేకల రాజయ్య

## మాజీ ఎంపిపి మలహాల్ రావు

మల్హర్, జనవరి 18 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని మల్లారం గ్రామంలో ఇటీవల మృతి చెందిన కల్వల నాగరాజు స్మారకార్థం స్థానిక యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ ను మల్లారం నూతన సర్పంచ్ మేకల రాజయ్య యాదవ్, మాజీ ఎంపిపి చింతల పల్లి మలహాల్ రావు లు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. చిన్న వయసులోనే మృతి చెందిన కల్వల నాగరాజు స్మారకార్థం క్రికెట్ టోర్నమెంట్ ను స్థానిక యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం పట్ల యూత్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రాజు నాయక్, రాజయ్య, రాజేశ్వరరావు, బొమ్మకంటి మధు, లింగయ్య, లింగన్న పేట రమేష్, కల్వల రవి సాగర్,అనీల్ క్రీడాకారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## నాగులమ్మ మహ జాతర పోస్టర్ ఆవిష్కరణ

### సర్పంచ్ కొండ రాజమ్మ

### మాజీ జెడ్పిటిసి సభ్యులు ఐత కోమల రాజిరెడ్డి

మల్హర్, జనవరి 18 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని కొయ్యూర్ పంచాయతీ పరిధిలోని పివి నగర్ గ్రామ అటవీ ప్రాంతంలో కొలువైన శ్రీశ్రీ నాగులమ్మ తల్లి మహ జాతర పోస్టర్ ను ఆదివారం ఆదివాసీ నాయకపోడు కమిటీ సభ్యులు, కొయ్యూరు గ్రామ సర్పంచ్ కొండ రాజమ్మ, మాజీ జెడ్పిటిసి సభ్యులు ఐత కోమల రాజిరెడ్డి ల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ నెల 21 నుండి 22 వరకు మహ జాతర ఉత్సవాలు నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. నాగుల మ్మ మహ జాతర ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బ ందులు కలగకుండా తాడిచెర్ల లో ఓసిపి మైన్ పనులు నిర్వహిస్తున్న ఏఎమ్మార్ కంపెనీ సిఅండ్ ఎండి మహేశ్వర్ రెడ్డీ ఆదేశాల మేరకు వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి సూచనలతో ఆలయ ప్రాంగణంలో భక్తజనం సౌకర్యార్థం త్రాగు నీరు, విద్యుత్, ఆలయ మరమ్మతులు పనులు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు కండెల స్వామి, ఉపాధ్యక్షులు రమేష్, సభ్యులు జంగ బాపు, కూన పోచయ్య, కండెల లస్మా, కోట మధునయ్య, జంగ పెద్ద నారయణ, సంజీవ్, మధూకర్, మంథేష్, రాజయ్య, అజయ్. గణేష్. దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## భారత గడ్డపై సిపిఐ వందేళ్ళ ముగింపు వేడుకలు

### ఖమ్మం తరలి వెళ్లిన సిపిఐ పార్టీ శ్రేణులు

### సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్




భూపాలపల్లి, సూర్య ప్రతినిధి జనవరి 18 మేజర్ న్యూస్ సూర్య: ఖమ్మంలో నిర్వహించే సిపిఐ 100 సంవత్సరాల ముగింపు వేడుకలకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి సిపిఐ పార్టీ శ్రేణులు భారీగా తరలి వెళ్లినట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ తెలిపారు. ఆదివారం ఖమ్మంలో జరిగే 100 ముగింపు బహిరంగ సభకు రాజ్ కుమార్ జెండా ఊపి బస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ.. భారత గడ్డపై ఖమ్మం జిల్లాలో కనివిని ఎరగని రీతిలో సిపిఐ వందేళ్ల వేడుకలకు జిల్లా నుండి 14 బస్సుల్లో సుమారు వెయ్యి మంది పార్టీ శ్రేణులు, ఏఐటీయూసీ కార్మిక వర్గం పెద్ద ఎత్తున తరలి వెళ్లారని అన్నారు. భారత గడ్డపై మొట్టమొద టిసారి ఖమ్మం పట్టణంలో నిర్వహిస్తున్న సిపిఐ దశాబ్ది ఉత్సవాల ముగింపు సభ అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ ముగింపు సభలకు సిపిఐ జాతీయ నాయకత్వంతో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు.జయశంకర్ భూపాల పల్లి జిల్లా వ్యాప్తంగా 12 మండలాల నుండి భూపాలపల్లి పట్టణ కేంద్రం లో సిపిఐ నాయకులు ఖమ్మం బయలుదేరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్య దర్శి గురిజేపల్లి సుధాకర్ రెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మోట పలుకుల రమేష్, సోతుకు ప్రవీణ్ కుమార్, క్యాతరాజ్ సతీష్, కొరిమి సుగుణ, మాతంగి రామచందర్, ఎండి ఆసిఫ్ పాషా, వేముల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ సిబ్బందికి మౌలిక వసతులు, శిక్షణ అవసరం

### 5వ బెటాలియన్లో నూతనంగా తలపెట్టిన నిర్మాణాలకు శంకుస్థాపన చేసిన డీజీపీ



గోవిందరావుపేట, జనవరి 18 (మేజర్ న్యూస్ సూర్య): పోలీస్ సిబ్బందికి మౌలిక వసతులు శిక్షణ కనీస అవసరాలని డిజిపి బి శివధర్ రెడ్డి అన్నారు. మండలంలోని చల్వే గ్రామంలో గల ఐదవ పోలీసు బెటాలియన్ లో రాష్ట్ర పోలీస్ శాఖ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) బి.శివధర్ రెడ్డి 5వ బెటాలియన్లో నిర్మించనున్న వివిధ నూతన భవన నిర్మాణాలు, మౌలిక సదుపాయాలు శంకుస్థాపన ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంజయ్ కుమార్ జైన్, అదనపు డీజీపి టిజి ఎస్ పి బెటాలియన్స్, విజయ్ కుమార్, అదనపు డీజీపి ఇంటలిజెన్స్, చంద్రశేకర్ ఐజీపి, తదితర బెటాలియన్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బెటాలియన్



ప్రాంగణంలో నూతనంగా నిర్మించబోతున్న బెల్ అఫ్ అరమ్స్ నిర్మాణం శంకుస్థాపన, నూతన కాన్ఫరెన్స్ హాల్ ఆవిష్కరణ డిజిపి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. నిర్మాణాల నాణ్యత, వినియోగ సౌలభ్యం, సిబ్బంది అవసరాలకు అనుగుణంగా ఏర్పాటు చేసిన సదుపాయాలపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో డీజీపీ మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది సమర్థవంతంగా విధులు నిర్వహించాలంటే మెరుగైన మౌలిక వసతులు, నివాస సౌకర్యాలు, శిక్షణ సదుపాయాలు ఎంతో అవసరమని అన్నారు. ప్రభుత్వం పోలీస్ శాఖ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, అందులో భాగంగానే ఈ నిర్మాణాలు పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. శిక్షణలో క్రమశిక్షణ, వృత్తిపరమైన నైపుణ్యాలు, ప్రజలతో మర్యాదపూర్వక వ్యవహారం ముఖ్యమని డీజీపీ సూచించారు. అలాగే బెటాలియన్ అభివృద్ధి గాను అవసరమైన పనులను వెంటనే మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం అత్యున్నత ప్రతిభ కనబరిచిన ఎస్డిఆర్ఎఫ్ సిబ్బందికి నగదు బహుమతి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బెటాలియన్ కమాండెంట్ కె. సుబ్రహ్మణ్యం , అదనపు కమాండెంట్ బి. సీతారాం, అసిస్టెంట్ కమాండెంట్ లు అనిల్ కుమార్, శ్రీనివాస్ రావు, ఆర్ ఐ లు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.






### ఖమ్మం సభకు తరలిన సీపీఐ శ్రేణులు

#### భారీగా తరలి వెళ్లిన కార్యకర్తలు



పరకాల, జనవరి 18, మేజర్ న్యూస్ సూర్య: సీపీఐ శతవసంతాల సందర్భంగా ఖమ్మంలో ఆదివారం జరిగిన భారీ బహిరంగ సభ, ప్రదర్శనకు పరకాల నుండి సీపీఐ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. పరకాల వ్యవసాయ మార్కెట్ నుండి చలో ఖమ్మం 100 సంవత్సరాల సభకు సిపిఐ నాయకులు, గౌరవ అధ్యక్షులు శ్రీపతి రాజయ్య , సిపిఐ హనుమకొండ జిల్లా కౌన్సిల్ సభ్యులు లంక దాసరి అశోక్, ప్రధాన కార్యదర్శి నాగెల్లి శంకర్, కార్యదర్శి కోగిల శంకర్, నాయకులు కొడెపాక ఐలయ్య, కోట యాదగిరి రేనుకుంట్ల రాజయ్య, మోరి మొర రవి, దొడ్డే పోచయ్య, తదితర కార్మికులు నాయకులు బస్సులో తరలి వెళ్లారు.

### మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర



గణపురం రూరల్, జనవరి 18 మేజర్ న్యూస్ సూర్య: లక్ష్మారెడ్డిపల్లి గ్రామానికి చెందిన'కాంతల పాపిరెడ్డి మృతి చెందగా మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆదివారం వారి కుటుంబ సభ్యులు జైపాల్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, సమ్మిరెడ్డి లను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో వారి వెంట కుటుంబ సభ్యులు, మాజీ పిఎసిఎస్ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు ఏడెల్లి మల్లారెడ్డి, నాయకులు కంచరకుంట్ల రవీందర్ రెడ్డి, మొగిలి శ్రీనివాస్, మార్క వేణు, ఒద్దుల లక్ష్మారెడ్డి, గౌర్రె సాంబరెడ్డి, ఒద్దుల శ్రీకాంత్ రెడ్డి, ఒద్దుల సమ్మిరెడ్డి, రెడ్డి గణపతిరెడ్డి, తదితరులున్నారు.

# అమ్మ వార్లను దర్శించుకున్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి





నల్లబెల్లి, జనవరి 18, మేజర్ న్యూస్ సూర్య: మేడారం సమ్మక్క సారలమ్మ అమ్మ వార్లను ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా నర్సంపేట నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని వన దేవతలకు ప్రార్థించారు. ఎమ్మెల్యేతో ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్, ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, ట్రైకార్ ఛైర్మెన్ బెల్లయ్య నాయక్, పులి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజి మంత్రి ఎర్రబెల్లి



రాయపర్తి జనవరి 18(మేజర్ న్యూస్ సూర్య): మండలం లోని 'మైలారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు లేతాకుల యాదవ రెడ్డి తల్లి లేతాకుల వెంకటమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఆదివారం బాధిత కుటుంబాన్ని మాజీ మంత్రి బి ఆర్ ఎస్ నాయకులు ఎర్రబెల్లి దయాకర్ రావు పరామర్శించి ఓదార్చారు అనంతరం అదే గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ నాయకులు ఎండి అష్రఫ్ ఇటీవల కడుపు నొప్పితో బాధపడుతూ చికిత్స తీసుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా అతనిని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరామర్శించారు .ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ జెడ్పిటిసి రంగు కుమార్ రంగారెడ్డి ఎల్ల స్వామి గ్రామ మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## చిన్నతూండ్ల కు మరో సిఏ ను నియమించాలి

### సంవత్సరాలుగా సంఘాల సమావేశాలు నిర్వహించడం లేదు

మల్హర్, జనవరి 18 మేజర్ న్యూస్ సూర్య : మండల ఐకెపి సెర్ఫ్ పరిధిలోని చిన్నతూౌడ్ల పంచాయతీకి మరో సిఏ ను నియమించేందకు సెర్ఫ్, జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని చిన్నతూౌడ్ల గ్రామానికి చెందిన గడ్డం పద్మ అనే మహిళ ఒక ప్రకటనలో సెర్ఫ్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. దుబ్బపేట, చిన్నతూండ్ల గ్రామాలు ఒకే పంచాయతీగా ఉన్న సమయంలో దుబ్బపేట కు చెందిన వారిని గతంలో సిఏ గా నియామించారని దుబ్బపేట ప్రత్యేక గ్రామ పంచాయతీగా ఏర్పా టు జరిగాక ఒక్కరే అటు దుబ్బపేట కు చిన్నతూౌడ్ల గ్రామాలకు సిఏ గా బాధ్యతలు నిర్వహించలేక సభ్యులు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. గత కొన్ని ఏళ్ళుగా సంఘాల సమావేశాలు సైతం నిర్వహించక విధులలో నిర్లక్ష్యం వహిస్తు నూతన సభ్యులను సంఘాల్లో చేర్చుకోవడం లేదని అన్నారు. నూతన సభ్యులను సంఘాలుగా ఏర్పాటు చేయడం పై అనేక విన్నవించిన మండల స్థాయి సెర్ఫ్ అధికారుల్లో స్పందన కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నతూౌడ్ల సిఏ పరిధిలోని సంఘాల్లో అనేక అవకతవకలు జరగుతున్నట్లు వారు ఆరోపించారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి సభ్యులు తీసుకొన్న అన్ని గ్రూపుల బ్యాంక్ లింకేజీ రుణాలపై ఆడిట్ నిర్వహిస్తే అనేక అవకతవకలు బహిర్గతం అవుతాయని తెలిపారు. సెర్ఫ్, గ్రామీణ అభివృద్ధి అధికారులు పూర్తిస్థాయి విచారణ జరపాలని కోరుతూ జిల్లా అధికారులు చిన్నతూౌడ్ల గ్రామానికి మరో సిఏ ను నియమించేందకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



## బాధిత కుటుంబానికి బియ్యం అందజేత

స్టేషన్ ఘనపూర్, జనవరి18,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం కొత్తపల్లి గ్రామంలో దొంత భిక్షపతి ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందారు.ఈ మేరకు గ్రామ సర్పంచ్ ముక్కెర స్వరూప రవికుమార్ యాదవ్,ఉప సర్పంచ్ గోవింద్ ఇసాక్, వార్డు సభ్యులు ఆదివారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారిని ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపి 50 కిలోల బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మిర్జాఅబ్జల్ బేగ్, మారబోయిన రాజయ్య, మేర్గు రాజయ్య, మాజీ ఎంపీటీసీలు బెల్లపు వెంకటస్వామి, పులిగిల్ల పార్వతి గట్టయ్య, మాజీ సర్పంచ్ బూరు నరేందర్, వెంకటేశ్ ముక్కెర కుమారస్వామి , గోవింద్ జంపి, మారబోయిన రమేష్, బుచ్చిమల్లు. కారొబార్ మారబోయిన కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన తోటి మిత్రులు



రాయపర్తి జనవరి 18 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని వెంకటేశ్వర పల్లి గ్రామానికి చెందిన సుధా గాని కుమార స్వామి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు విషయం తెలుసుకున్న తమ చిన్ననాటి స్నేహితులు ఆదివారం చనిపోయిన మిత్రుడు కుమారస్వామి కుటుంబానికి 11000 వేల రూపాయల హార్దిక సహాయం అందజేశారు ఈ సందర్భంగా కుమారస్వామి కుటుంబానికి అండగా ఉంటామని వారు హామీ ఇచ్చారు అలాగే గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుమారస్వామి అనారోగ్యంతో మృతి చెందడంతో గ్రామ పార్టీ నాయకులు 18500 రూపాయల ఆర్థిక సాయం చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మంద రాజు పార్టీ సీనియర్ నాయకులు కొనుకటి రవీందర్ రెడ్డి మంద యాకూబ్ రెడ్డి ఏసి రెడ్డి మోహన్ రెడ్డి గోవింద నాయక్ కాగిత వెంకన్న కొనుకటి మహేందర్ నకిరెడ్డి రాజు గూబ అశోక్ కొనుకటి సంపత్ కొనుకటి నర్సిరెడ్డి తేజావత్ సంతోష్ పోలేపల్లి మల్లేశం ఆబోతు చేరాలు గిరుక విజేందర్ మంద రమేష్ నకిరెడ్డి రాజిరెడ్డి కాసోజు నరసింహాచారి మడిపెద్ది వెంకన్న శ్రీనివాస్ నాగరాజు రాజు తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు పై ఏర్పడ్డ గుంతల పూడ్చివేత

## - ఎస్సై పిల్లల రాజు

దంతాలపల్లి, జనవరి 18 మేజర్ న్యూస్ (సూర్య): దంతాలపల్లి మండల కేంద్రం నుండి వేములపల్లి స్టేజి వరకు దంతాలపల్లి -సూర్యాపేట రోడ్డుపై ఏర్పడిన గుంతలను పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎస్సై పిల్లల రాజు రహదారి పై ఉన్న గుంతలను సిమెంట్ కాంక్రీట్ తో పూడిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్లపై ఏర్పడిన గుంతల వలన ప్రమాదాలు జరుగకుండా ఉండడానికి రోడ్ల మరమ్మత్తు పనులను చేపించినట్లు తెలిపారు. వారి వెంట పోలీసు సిబ్బంది ఉన్నారు.








# జిల్లా స్థాయి టోర్నమెంట్ విజేతగా కంచనపల్లి

- ఉత్సాహంగా సాగిన ఫైనల్ మ్యాచ్
- ముఖ్య అతిథిగా పాల్గొన్న సర్పంచ్ బర్ల గణేష్, ఎస్ఐ బండి శ్రావణ్ కుమార్



లింగాలఘణపురం జనవరి 18 మేజర్ న్యూస్ (సూర్య) : మండల కేంద్రంలో జరిగిన జిల్లా స్థాయి టోర్నమెంట్ ఆదివారం ఉత్సాహభరిత వాతావరణంలో ముగిసింది. ఈ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్‌లో కంచనపల్లి మరియు చీటూరు జట్లు తలపడగా, హోరాహోరీగా సాగిన పోరులో కంచనపల్లి జట్టు విజేతగా నిలిచి ప్రథమ బహుమతిని కైవసం చేసుకుంది. చీటూరు జట్టు ద్వితీయ స్థానంతో సరిపెట్టుకుంది. ప్రథమ బహుమతి: ఉప్పల బిక్షపతి – పద్మ ఽ రమేష్ జ్ఞాపకార్థం వారి కుమారుడు ఉప్పల మధు రూ. 10,000/- నగదు మరియు షీల్డ్‌ను విజేతలకు అందజేశారు. ద్వితీయ బహుమతి (నగదు): ఎర్ర బుచ్చయ్య జ్ఞాపకార్థం వారి మనుమరాలు, మనుమలు ఐశ్వర్య, కీర్తి, హరికృష్ణ మరియు ప్రశాంత్ రూ. 5,000/- నగదు బహుమతిని అందజేశారు. ద్వితీయ బహుమతి (షీల్డ్): బర్ల మల్లయ్య – ఎల్లమ్మ జ్ఞాపకార్థం వారి కుమారులు బర్ల యాదయ్య మరియు బర్ల సోమయ్య మెమోరాండం షీల్డ్‌ను అందజేశారు. ఈ ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా లింగాలఘణపురం ఎస్ఐ బండి శ్రావణ్ కుమార్ మరియు చీటూరు సర్పంచ్ బర్ల గణేష్ పాల్గొన్నారు. గెలిచిన జట్లకు బహుమతులు అందజేసి, క్రీడాకారులను అభినందించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించడం వల్ల యువతలో నైపుణ్యం పెరుగుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, క్రీడాకారులు మరియు క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం చిర్ర యాకాంతం గౌడ్

## - సంగం సతీష్ పాడేమోసిన యాకాంతం గౌడ్



కేసముద్రం,జనవరి 18, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండల కేంద్రంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ లో కంప్యూటర్ ఫ్యాకల్టీగా పనిచేస్తున్న సంగ సతీష్ తన వ్యక్తిగత కారణాలతో ఆత్మహత్య చేసుకోవడం అత్యంత విషాదకర సంఘటన. తల్లిదండ్రులకు సతీష్ ఒక్కరే కుమారుడు ఉండగా ,తమ కుమారుడు తమకు జీవితాంతం ఆధారంగా ఉంటాడని భావించిన ఆ తల్లిదండ్రులకు సతీష్ అకాల మృతి తీరని శోకాన్ని మిగిల్చింది. ఈ విషాద వార్త తెలుసుకున్న శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ బాధాతప్త హృదయంతో మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రి మార్చురిలో ఉన్న సతీష్ మృతదేహాన్ని సందర్శించి కన్నీటి పర్యంతమయ్యారు. కరస్పాండెంట్ యాకాంతం గౌడ్ అన్ని తానై దగ్గరుండి సతీష్ పాడే మోయడంతో పాటు దగ్గరుండి అంత్యక్రియలు నిర్వహించారు. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న మృతుడు సతీష్ కుటుంబ సభ్యులకు అండగా నేనున్నాను అంటూ ధైర్యం చెప్పి,తన వంతు ఆర్థిక చేయూత నిచ్చి అండగా నిలిచిన చిర్ర యాకాంతం గౌడ్ ను ప్రజలు అభినంది స్తున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ వెంట ప్రిన్సిపల్ చిర్ర నరేష్, గడ్డమీది నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ నాయకులు జోగు సోమనర్సయ్య ను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేత

## - బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఏల సుందర్.. నీలారపు శ్రీపాల్ యాదవ్



దేవరుప్పుల జనవరి 18 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జోగు సోమనర్సయ్య అనారోగ్య కారణంతో హైదరాబాద్ లోని సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొంది వారి పెద్ద కుమారుడు జోగు క్రాంతి కుమార్ (కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్) ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా ఆదివారం వారి ఇంటికి వెళ్లి జోగు సోమనర్సయ్యను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన బీఆర్ఎస్ దేవరుప్పుల మండల ముఖ్య నాయకులు ఏల సుందర్ బీఆర్ఎస్ నాయకులు భార్గవి గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ అధినేత నీలారపు శ్రీపాల్ యాదవ్. ఈ కార్యక్రమంలో వారి వెంట బీఆర్ఎస్ నాయకులు పల్సం నరసింహ తదితరులు ఉన్నారు.

# హుండీలను బహుకరించిన నరసింహ మౌనిక దంపతులు



గూడూరు జనవరి 18 మేజర్ న్యూస్ (సూర్య ): మండలంలోని వట్టి వాగు చింతల గట్టు మినీ మేడారం సమ్మక్క సారలమ్మ జాతర అత్యంత వైభవంగా ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జరుగుతుంది ఈనెల జరగనున్న జాతరకు మండల కేంద్రంలోని ప్రముఖ హోల్సేల్ కిరాణం ఓనర్ గుగులోత్ నరసింహ మౌనిక దంపతులు 16 వేల రూపాయలు విలువచేసే రెండు హుండీలను శనివారం రోజున ఆలయ పూజారి సిద్దు ఆలయ కమిటీకి అందజేశారు.

# ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

## - పాల్గొన్న అఖిలపక్ష నాయకులు

గార్ల, 18 జనవరి సూర్య (మేజర్ న్యూస్) తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి స్వర్గీయ నందమూరి బస్వతారక రామారావు వర్ధంతిని అఖిల పక్షం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ మండల కమిటీ అధ్యక్షులు ఎలమారెడ్డి కృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంలోని ఉమ్మడి ఏపీ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి బస్వతారకరామారావు 30వ, వర్ధంతి పురస్కరించుకొని, విగ్రహానికి అఖిలపక్షం నాయకులు సైతం కదలి వచ్చి పూల మాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ.. నాడు దివంగత మహా నేత ఎన్ టీ ఆర్ సమగ్ర ప్రజా సంక్షేమమే లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలు రూపాకల్పన చేసి అమలు చేసిన ఘనత ఆయనకే దక్కిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు సత్యం, రమేష్, సుజ్ఞాన ప్రసాద్, దశరద్, యాదగిరి, రాంజీ, కొండల్ రావు, కాంగ్రెస్, బీఎస్పీ, సీపీఎం, ఎన్డీ, బీఆర్ఎస్, బీజేపీ, నాయకులు నాగేశ్వరరావు, కుమార్, రాము, దేవా, శ్రీనివాస్, సత్యవతి, సత్యనారాయణ, సక్రు, రాధా కృష్ణా, లక్ష్మణ్, విమల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





# మృతుని కుటుంబానికి పరామర్శ

## - కుమ్మరికుంట్ల సర్పంచ్ కారుపోతుల సాయిదుర్గ -అనిల్



దంతాలపల్లి,జనవరి 18 మేజర్ న్యూస్ (సూర్య):కుమ్మరికుంట్ల గ్రామానికి చెందిన సీనియర్ నాయకురాలు మాజీ సర్పంచ్ అల్లం కాంతమ్మ మూడవ కుమారుడు అల్లం లక్ష్మణ్ శనివారం రాత్రి గుండెపోటుతో మృతి చెందగా గ్రామ సర్పంచ్ కారుపోతుల సాయిదుర్గ - అనిల్ స్థానిక నాయకులతో కలసి మృతుని కుటుంబాన్ని పరామర్శించారు.లక్ష్మణ్ మృత దేహానికి పూల మాల వేసి నివాళులర్పించి,కుటుంబ సభ్యులు ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారి వెంట సీనియర్ నాయకులు కారుపోతుల చిన్న సోమయ్య, చిల్ల సహదేవ్,మాజీ సర్పంచ్ అల్లం కృష్ణ,మద్దిరాల వీరస్వామి, రాచకొండ రామ్మూర్తి,కొంపెల్లి యాకయ్య కారుపోతుల జంపయ్య, వల్లపు రవి, రాచకొండ మధు, కొలనుపాక వీరస్వామి,కోట నరేష్,కోట యాకయ్య, దుబ్బాకుల సంపత్,మంగి సంపత్, సూత్రం సాయి, ఎడెల్లి వెంకన్న ఉన్నారు.

# సమాజ మార్పులో సూర్య దినపత్రిక పాత్ర కీలకం

- ఎస్సై పిల్లల రాజు
- కుమ్మరికుంట్ల సర్పంచ్ కారుపోతుల సాయిదుర్గ - అనిల్
- బిజెపి నాయకులు భరత్,రమణ శర్మ




దంతాలపల్లి, జనవరి 18 మేజర్ న్యూస్ (సూర్య) : సమాజ మార్పులో సూర్య దినపత్రిక పాత్ర కీలకమని ఎస్సై పిల్లల రాజు అన్నారు.ఆదివారం దంతాలపల్లి పోలీస్ స్టేషన్ లో 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. కుమ్మరికుంట్ల గ్రామంలో గ్రామ సర్పంచ్ కారుపోతుల సాయిదుర్గ - అనిల్,పెద్దముప్పారం గ్రామంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు గుండగాని భరత్ కుమార్,మండల నాయకుడు పొలంపల్లి రమణ శర్మలు నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలోని వివిధ వర్గాల ప్రజల శ్రేయస్సు,జాతీయ వాదం, ప్రజా సంక్షేమమే పరమావధిగా సూర్య పత్రిక కొనసాగడం అభినందనీయమన్నారు.జరుగుతున్న వాస్తవాలను యధావిధిగా ప్రజలకు అందించి, ఆలోచింపజేసేలా చైతన్య పరుస్తూ,ఉన్నది ఉన్నట్లు వార్తలను అందజేస్తూ మన్నలను పొందుతుందని అన్నారు.ప్రాచీన కాలంలో సమాచార మార్పిడి వేర్వేరు ప్రాంతాల నుంచి వచ్చే యాత్రికుల వల్ల జరిగేదని, ప్రచురణ అందుబాటులోకి వచ్చిన తర్వాత పత్రికా రంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని పేర్కొన్నారు.ఆ తర్వాత రేడియో,టీవీ,అంతర్జాల మాధ్యమాలు అందుబాటులోకి వచ్చినా ఇప్పటికీ పత్రికల పై మక్కువ తగ్గలేదన్నారు.ప్రజలు,ప్రభుత్వానికి వారధిగా మీడియా చేస్తున్న కృషి ప్రశంసనీయమని అన్నారు.ప్రజలకు,ప్రభుత్వానికి వారధిగా సూర్య పత్రిక నిలుస్తుందని తెలిపారు. పత్రిక ఎందరో జీవితాల్లో వెలుగులు నింపిందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో న్యూ భారత్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు మిట్టకోల సత్యనారాయణ,వార్డు సభ్యులు కారుపోతుల జంపయ్య,కొంపెల్లి ఉపేంద్ర, రాచకొండ మధు నాయకులు కోట యాకయ్య,గంధసిరి లక్ష్మయ్య, తేలిక శ్రీనివాస్,వల్లపు సోమయ్య, మట్టపల్లి వీరేష్,తేలుక మాణిక్యం,మంగి సంపత్, ఊడుగుల ఐలేష్ పాల్గొన్నారు.






# గంధంపల్లిలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

## - నివాళులు అర్పించిన నాయకులు





బయ్యారం, జనవరి 18,మేజర్ న్యూస్ సూర్య : తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 30వ వర్ధంతిని పురస్కరించుకుని టీడీపీ మండల అధ్యక్షులు వడ్లమూడి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఆదివారం గంధంపల్లి సెంటర్ లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి జిల్లా మాజీ అధ్యక్షులు కొండపల్లి రామచందర్ రావు,ప్రేంచంద్,సర్పంచ్ భూక్యా ప్రవీణ్ నాయక్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.వర్ధంతి సందర్బంగా పెద్ద సంఖ్యలో అభిమానులు, పార్టీ కార్యకర్తలు తరలివచ్చారు.ఈ సందర్భంగా సర్పంచ్ ప్రవీణ్ నాయక్ మాట్లాడుతూ ప్రజాజీవితంలో రాజకీయ నాయకుడిగానే కాదు,నటుడిగా, ప్రజానాయకుడిగా ఎన్టీఆర్ తెలుగు ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేశాడన్నారు.రాజకీయాల్లో తీసుకొచ్చిన మార్పులను స్మరించుకున్నారు.ఈ సందర్బంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రావి వీరభద్రరావు,వెంకటనారాయణ,పెండ్యాల శ్రీనివాస్ రావు, నామ బాబురావు,శ్రీ హరి,,గంగవత్ ప్రవీణ్,తెలుగు తమ్ముళ్ళు,పార్టీ శ్రేణులు ఘనంగా నివాళులు అర్పించారు.

# ప్రజల హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం

- ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలి
- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అలవాల వీరయ్య



మరిపెడ,జనవరి 18,మేజర్ న్యూస్(సూర్య):గత 11 సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రచార వ్యతిరేక విధానాల మూలంగా ప్రజల హక్కులు కాలరాయ పడుతున్నాయని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహబూబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి అలవాల వీరయ్య అన్నారు. సిఐటియు,రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో లేబర్ కోడ్స్, విబి రాంజీ చట్టం,జాతీయ విత్తన,నూతన విద్యుత్తు బిల్లు సవరణ రద్దుకై జిల్లా జీబు జాత మరిపెడ మండలంలోని గుండెపూడి, మరిపెడ(బంగ్లా),అబ్బాయి పాలెం గ్రామాలలో పర్యటించింది,ఈ సందర్భంగా జరిగిన సభలో వీరయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఒక వైపు ప్రజా సంక్షేమం వల్లిస్తూనే 11 సంవత్సరాల పాలనలో బడా కార్పొరేట్ సంస్థలకు రూ:16 లక్షల కోట్ల రూపాయలు రాయితీ ఇచ్చిందని చివరికి ప్రభుత్వ రంగ సంస్థలను కూడా ఆదాని అంబానీ వంటి బడా పెట్టుబడిదారులకు కట్టబెట్టడం సిగ్గుచేటు అన్నారు.అత్యంత ప్రమాదకరమైన 4 లేబర్ కోడ్ లను అమలు చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేగాక విద్యుత్ సవరణ చట్టం,విత్తన బిల్లు,విబిజి రాంజీ చట్టం నల్ల చట్టాలను తీసుకొచ్చిందన్నారు.గత 40 సంవత్సరాలుగా పోరాడు సాధించుకున్న చట్టాలను, మూడు గంటల్లోనే కేంద్ర ప్రభుత్వం తునాతునకలు చేసి విజయం సాధించినట్టు గొప్పలు చెప్పుకోవటం అత్యంత దుర్మార్గమైన చర్య అన్నారు.భారత ప్రజాస్వామ్యానికే మచ్చ తెచ్చేలాంటి చట్టాలు అమలు చేస్తుంటే ప్రజలు చూస్తూ ఊరుకోరని వారికి అండగా వామపక్ష పార్టీలు ప్రజా సంఘాలు ఉన్నాయన్నారు. పెట్టుబడుదారుల మోచేయి నీళ్లు తాగుతున్న నరేంద్ర మోడీ ప్రభుత్వాలపై ప్రజలు తిరగబడాలని పిలుపునిచ్చారు.భీమా రంగంలోకి 100% విదేశీ పెట్టుబడులకు అనుమతి అనురంగంలోకి ప్రవేట్ కంపెనీలకు విచ్చలవిడిగా అనుమతినిస్తూ అనుచట్టం చేసిందని ఆరోపించారు. వీటికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ప్రజా ఉద్యమాన్ని నిర్వహించాలని సంకల్పంతో కార్మిక ట్రేడ్ యూనియన్,రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘంల ఆధ్వర్యంలో జనవరి 7 నుండి దేశవ్యాప్తంగా అన్ని గ్రామాలలో నిరసన ఆందోళన నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. 8 నుండి 18వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలు గ్రామాలను కలుస్తూ జీబు జాతాను నిర్వహించి పూర్తి చేస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ నేపథ్యంలో ఈనెల 19న జిల్లా కేంద్రంలో జరిగే భారీ ప్రదర్శనను బహిరంగ సభను విజయవంతం చేయాలని వీరయ్య కోరారు.ఈ సభలలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గునిగంటి రాజన్న, నల్లపు సుధాకర్, సిఐటియు జిల్లా కార్యదర్శి సమ్మెట రాజమౌళి,అబ్బాయిపాలెం సిపిఎం వార్డు సభ్యురాలు నందిపాటి ఉప్పలమ్మ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు బాణాల రాజన్న, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కందాల రమేష్, కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా ఉపాధ్యక్షులు జిన్న లచ్చయ్య,భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) జిల్లా నాయకులు కొండ ఉప్పలయ్య,వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్,కల్లుగీత కార్మిక సంఘం జిల్లా నాయకులు బోడపట్ల రాజశేఖర్,ప్రజా సంఘాల నాయకులు నందిపాటి వెంకన్న,తాటికొండ అనంతచారి,జినక సైదులు, జామ్మూర్తి,ఆల్లి శ్రీనివాస్ రెడ్డి,బయ్య సురేష్,నరేష్, ఎర్ర ఎంకన్న,జినక రామ్మూర్తి,ఉన్నారు.

# వైభవంగా ముగిసిన వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు

- అగ్నిగుండంలో అపశృతి.. భక్తుడికి గాయాలు
- వీరభద్రుడి నామస్మరణతో మార్మోగిన కొత్తకొండ



భీమదేవరపల్లి, జనవరి 18(మేజర్ న్యూస్ సూర్య): “శరభ.. శరభ.. జై వీరభద్ర” నినాదాలతో కొత్తకొండ వీధులు మార్మోగాయి. శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా చివరి ప్రధాన ఘట్టమైన అగ్ని గుండాల కార్యక్రమం ఆదివారం తెల్లవారు జామున అత్యంత వైభవంగా నిర్వహించారు. వేకువ జామున ప్రభలు, మంగళ వాయిద్యాల నడుమ భక్తులు అగ్ని గుండాలపై నడుచుతూ స్వామివారి నామస్మరణ చేశారు. జంగమ పూజారులు భంగిమతం పరమేశ్వర్ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కూష్మాండ చేదనం అనంతరం కోనేరులో పవిత్ర స్నానాలు ఆచరించిన భక్తులు నిప్పు కణికలపై నడిచి తమ భక్తి విశ్వాసాలను చాటుకున్నారు. శివుడి జటాజూటం నుంచి వీరభద్రుడి ఆవిర్భావం, దక్ష యజ్ఞ విధ్వంసానికి ప్రతిరూపంగానే అగ్ని గుండాల కార్యక్రమం నిర్వహిస్తారని వేద పండితులు వివరించారు. అగ్ని గుండాల సందర్భంగా నిర్వహించిన అష్ట భైరవారాధన స్వామివారికి అత్యంత ప్రీతిపాత్రమైందని అర్చకులు తెలిపారు. అదే రోజు రాత్రి భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఉత్సవ మూర్తులకు పల్లకీ సేవ, శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. ఈ నెల 10న అట్టహాసంగా ప్రారంభమైన కొత్తకొండ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు ఆదివారం రాత్రి శోభాయాత్రతో వైభవంగా ముగిశాయి. ఈ కార్యక్రమంలో జాతర చైర్మన్ బొజ్జపూరి అశోక్ ముఖర్జీ, ఈవో కిషన్ రావు, సీఐ రమేష్, ఎస్ఐ లు రాజు, దివ్య, ప్రవీణ్ కుమార్, అర్చకులు రాజయ్య, రాంబాబు, శ్రీకాంత్, వినయ్ శర్మ, సందీప్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

అగ్నిగుండంలో అపశృతి! అగ్ని గుండాల కార్యక్రమంలో అపశృతి చోటుచేసుకుంది. భక్తుల రద్దీ మధ్య నిప్పు కణికలపై నడుస్తూ అదుపుతప్పిన కరీంనగర్ పట్టణానికి చెందిన వెంకటేష్ అనే భక్తుడు అగ్నిగుండంలో పడిపోయాడు. ఈ ఘటనలో అతడికి మోచేతి భాగంలో స్వల్ప గాయాలయ్యాయి. ఈ ఘటనతో కొద్దిసేపు ఆలయ పరిసరాల్లో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. సమాచారం అందుకున్న అధికారులు, పోలీసులు వెంటనే అప్రమత్తమై పరిస్థితిని అదుపులోకి తీసుకున్నారు. భక్తుల భద్రత దృష్ట్యా ఆలయ పరిసరాల్లో భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేశారు.



# వీరన్న బ్రహ్మోత్సవాల్లో సేవలు భేష్

- కొత్తకొండ జాతరలో విశిష్ట సేవలు



భీమదేవరపల్లి, జనవరి 18(మేజర్ న్యూస్ సూర్య): ప్రముఖ పుణ్యక్షేత్రం కొత్తకొండ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా ముగిశాయి. ఈనెల 10న వీరభద్ర స్వామి కళ్యాణంతో ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు, ఆదివారం అగ్నిగుండాల కార్యక్రమంతో వైభవోపేతంగా ముగిశాయి. బ్రహ్మోత్సవాల ప్రధాన ఘట్టాల్లో వివిధ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది అందించిన సేవలు భేషుగ్గా ఉన్నాయని జాతర చైర్మన్ బొజ్జపూరి అశోక్ ముఖర్జీ, ఆలయ ఈఓ కిషన్ రావు కొనియాడారు. ఆదివారం అగ్నిగుండాల కార్యక్రమం అనంతరం జాతరలో విశేష సేవలందించిన పారిశుద్ధ్య కార్మికులు, పంచాయతీ కార్యదర్శులు, పోలీసు సిబ్బందిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఈఓ కిషన్ రావు మాట్లాడుతూ జాతర నిర్వహణలో ప్రతి ఒక్కరూ తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వహించడంతోనే బ్రహ్మోత్సవాల ప్రధాన ఘట్టాలు ఎటువంటి అవాంతరాలు లేకుండా విజయవంతంగా పూర్తయ్యాయని తెలిపారు. ముఖ్యంగా పారిశుద్ధ్య కార్మికులు చేసిన సేవలు వెలకట్టలేనివని, వారు జాతర విజయానికి మార్గదర్శకంగా నిలిచారని పేర్కొన్నారు. జాతర చైర్మన్ బొజ్జపూరి అశోక్ ముఖర్జీ మాట్లాడుతూ అన్ని శాఖల అధికారుల సమిష్టి కృషి ఫలితంగానే జాతర విజయవంతమైందని స్పష్టం చేశారు. అనంతరం పంచాయతీ కార్యదర్శులు, పారిశుద్ధ్య కార్మికులు, పోలీసు అధికారులకు ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం అందించి స్వామివారి తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

# వృద్ధులకు దుప్పట్లు పంపిణీ



గూడూరు జనవరి 18 మేజర్ న్యూస్( సూర్య): మండలంలోని గాజుల గట్టు గ్రామపంచాయతీ పరిధిలోని పార్టీ మీది గూడెంలో సేవా భావంతో హైదరాబాద్కు చెందిన వ్యక్తిగత దాతలు ఢిల్లీ పబ్లిక్ స్కూల్ వారి సహకారంతో డాబర్ మీ హైదరాబాద్ ఆధ్వర్యంలో ఆదివారం రోజున గాజుల గట్టు గ్రామపంచాయతీ పరిధిలోని పార్టీ మీద గూడెంలో వృద్ధులకు పాఠశాల విద్యార్థులకు 45 దుప్పట్లను పంపిణీ చేశారు, ఈ కార్యక్రమానికి హైదరాబాద్కు చెందిన బూసారపు రమేష్, బూసారపు శశికుమార్, ఎలికటి వెంకన్న, పడిగే రమేష్, బట్టు సుధీర్, కామగాని చంద్రమౌళి, డి.ఎస్. బాలు నాయక్, బోడ రవి, ఎలికటి పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ముద్దసాని సురేష్



పెద్దవంగర: జనవరి 18: (సూర్య న్యూస్): పెద్దవంగర మండల కేంద్రానికి చెందిన దంతాలపల్లి సోమయ్య అనారోగ్యంతో మృతిచెందగా ఆయన పార్థివ దేహానికి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ముద్దసాని సురేష్ పూలమాలవేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపి ఆర్థిక సహాయం అందించారు. పరామర్శించిన వారిలో రాంపాక కిరణ్, జలగం వీరస్వామి, సతీష్, శేఖర్, చిలుక శ్రీహరి, ప్రకాష్, ఈదురు ప్రశాంత్, జలగం విగ్నేష్, వెంకన్న, సాయి తదితరులు ఉన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లపేరు మీద
# కోట్లాది రూపాయల మట్టిదందా

## - కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రభుత్వ అధికారులు
## - నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి



నర్సంపేట జనవరి 18, సూర్య (మేజర్ న్యూస్) : నర్సంపేట నియోజకవర్గం లోని కాంగ్రెస్ నాయకులు, పోలీస్ ,రెవిన్యూ,మున్సిపాలిటీ, ఇరిగేషన్,మైనింగ్,ఐటిడిఏ అధికారులు కలిసి చేసిన మట్టి దందా,యొక్క అన్ని ఆధారాలను శాటిలైట్ ద్వారా బిఆర్ఎస్ పార్టీ సేకరించింది.దీనిపైనా బి ఆర్ ఎస్ పార్టీ లీగల్ సెల్ ద్వారా హైకోర్టులో పిఐఎల్ దాఖలు చేస్తుంది. కోట్లాది రూపాయల ప్రభుత్వ సొమ్ము కొల్లగొట్టినా, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రభుత్వ అధికారుల పైన విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలి.నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్యే అండదండలతోనే మైనింగ్ దందా నర్సంపేట నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే దొంతి అండతో, పోలీస్ అధికారులు, మైనింగ్ అధికారుల సహకారంతో మైనింగ్ మోరం దండ యదేచ్ఛగా కొనసాగుతున్నది.నర్సంపేట మండలం రాజుపేట ఏజెన్సీ శివారు ముత్యాలమ్మ తండా గ్రామపంచాయతీ పరిధిలో మట్టిని తోడి సొమ్ము చేసుకుంటున్నారు. మున్సిపాలిటీ అధికారులు, మైనింగ్ అధికారులు, ట్రైబల్ వెల్ఫేర్ అధికారులకు కూడా ఇందులో వాటాలు ఉన్నాయి. రాత్రంతా ఇతర ప్రాంతాలకు కూడా వందల టిప్పర్ల పురం తరలిస్తూ దందా సాగిస్తున్నారు. పిశాచట్టం వన్ ఆఫ్ సెవెన్ టీ చట్టాలకు తూట్లు పొడుస్తూ అధికార పార్టీ నాయకులు దందా కొనసాగిస్తున్నారు.ఒకే సిండికేట్ ద్వారానే జరగాలని చెప్పి మిగతా



వాళ్లను మనం తరలించకుండా బెదిరింపులకు పాల్పడుతున్నార. దాడులు చేయడం, మహిళలను కొట్టడం, దూషించడం, పోలీసులు బెదిరించడం చేస్తున్నారు. దామెర చెరువులో లోతుగా మట్టి తవ్వడం వల్ల ఊటలు వచ్చి భవిష్యత్తులో మెడికల్ కళాశాలకు సమస్య ఉంది అని ఎన్ఐఏ అధికారులు చెప్పినప్పటికీ పట్టించుకునే నాధుడే లేడు నిబంధనల ప్రకారం ఎంత లోతు, ఎంత వెడల్పు తీసినటువంటి వివరాల సేకరణ కూడా చేయడం జరిగింది. నిబంధనలకు విరుద్ధంగా మట్టి ని తవ్వుతున్నారు. దీనిపై ప్రత్యేక విచారణ జరగాలని, ఈ విచారణ ప్రభుత్వానికి ఎన్ని చెప్పినా వాళ్ళు పట్టించుకోవడం లేదు. నర్సంపేటలో దొంగలు, చీకటి కలిసి దోపిడీ అరాచకాలకు తెలియజేయడంతో వీరి ఆగడాలను అడ్డుకునే నాధుడే కరువయ్యాడు. హైకోర్టులో వీళ్ళందరి పైన బీఆర్ఎస్ పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర కమిటీ ద్వారా ఆధారాలతో పిల్ దాఖలు చేయనున్నాం. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ రాష్ట్ర మాజీ డైరెక్టర్, ఖానాపూర్ మాజీ ఎంపీపీ, జిల్లా నాయకులు,పట్టణ పార్టీ అధ్యక్షులు, మండల పార్టీ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్లు,బి ఆర్ టీ యు జిల్లా అధ్యక్షులు, క్లస్టర్ బాధ్యులు పట్టణ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఎద్దు అరవిందు ఆకస్మిక మృతి

## - విద్యార్థి ఉద్యమానికి తీరని లోటు
## - ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పొదల లవ కుమార్ దాసగాని సుమ

బచ్చన్నపేట జనవరి 18 మేజర్ న్యూస్ (సూర్య) : ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ బచ్చన్నపేట మండల అధ్యక్షుడు ఎద్దు అరవింద్ అకస్మాత్తుగా మరణించడం జరిగింది అరవిందు పార్థివదేహానికి ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అలాగే సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి దండుగుల మురళి అతని పార్థివ దేహానికి పూలమాలలు వేసి సంతాపం ప్రకటించి నివాళులు అర్పించడం జరిగింది . వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలపడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎద్దు అరవింద్ బచ్చన్నపేట మండలంలో విద్యార్థులు ఎదుర్కొన్నటువంటి సమస్యలపై అనేక పోరాటాలు ఉద్యమాలు నిర్మించారని విద్యార్థుల సమస్యలపై పెండింగ్ స్కాలర్షిప్లపై హాస్టల్లో వసతులపై పాఠ్యపుస్తకాల పంపిణీకై జూనియర్ కాలేజీ ఏర్పాటు కొరకై ఉద్యమాలు నిర్మించారని అన్నారు ఆయనచనిపోవడం విద్యార్థి ఉద్యమానికి తీరనిలోటు అన్నారుఆయన ఆశయాలను ముందుకు తీసుపోతామణి అదే విధంగా విద్యార్థి ఉద్యమాలలో విద్యార్థులు యువకులు ముందుండాలని అన్నారు వారి కుటుంబానికి సిపిఎం మండల కమిటీ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ మండల కమిటీ తరపున ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు సాత్విరెడ్డి నస్రీన్, మండల కార్యదర్శి దండుగుల మురళి కృష్ణ, నాయకులు సాగర్, ప్రదీప్ సాయి తదితరులు పాల్గొన్నారు.



# చికిత్స పొందుతూ గీత కార్మికుడు మృతి



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,జనవరి 18. గత నెల తాటిచెట్టు పై నుండి జారిపడి గీత కార్మికునికి తీవ్ర గాయాలైన సంఘటన బయ్యారం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే స్థానిక కాకతీయ నగర్ కు చెందిన ఆకుల కనకయ్య కుప్పాల బండ సమీపంలో తాడిచెట్టు ఎక్కి కల్లు గీసే క్రమంలో గత డిసెంబర్ 31 న ప్రమాదవశత్తు క్రింద పడి తీవ్ర గాయాలు కావడంతో, గత 18 రోజులుగా ఖమ్మంలో ఓ ప్రయివేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతు ఆదివారం మృతి చెందినట్లు బంధువులు తెలిపారు.మృతునికి భార్య,ఇద్దరు కుమారులు ఉన్నట్లు స్థానికులు తెలిపారు.

# బందు ప్రశాంతం విజయవంతం
## - పోలీస్‌ల అదుపులో జేఏసీ నాయకులు



గార్ల, 18 జనవరి సూర్య (మేజర్ న్యూస్) గార్ల మున్నేరుపై ప్రాజెక్టు నిర్మించాలని, 98జీ వో ని రద్దు చేయాలని జల సాధన కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు ఆదివారం చేపట్టిన బంధు ప్రశాంతంగా విజయవంతంగా కొనసాగింది. అఖిలపక్షం నాయకులు ఒక్క సరిగా స్థానిక నెహ్రూ కూడలి నుంచి బయలుదేరగా.. స్థానిక ఎస్సై సాయి కుమార్ తమ పోలీస్ సిబ్బందితో వచ్చి ముందస్తు జేఏసీ నాయకులు విశ్వా, సత్యనారాయణ, సక్రు, కృష్ణా రెడ్డి లక్ష్మణ్, విమల్ కుమార్, రాధా కృష్ణా, మురళి, రవి, సత్యవతి, వెంకటేశ్వర్లు, వెంకన్న, సత్యం, రమేష్ లను అదుపులోకి తీసుకున్నారు. మండల రైతులతో కలిసి షాపుల యాజమాన్యం స్వచ్చందంగా బంధుని పాటించారు. బంధు విజవంతంగా ముగిసింది. ఎటువంటి అవాంఛనియా సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్‌లు గట్టి బందోబస్తూ చర్యలు చేపట్టారు.

# జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య



కేసముద్రం,జనవరి 18, మేజర్ న్యూస్ (సూర్య): జీవితంపై విరక్తి చెంది సంగ సతీష్ (40) అనే వ్యక్తి క్రిమిసంహారకమందు సేవించి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ క్రాంతి కిరణ్ తెలిపారు. ఆదివారం ఎస్ఐ క్రాంతి కిరణ్ తెలిపిన వివరాల ప్రకారం...కేసముద్రం స్టేషన్ కు చెందిన మృతుడు సంగ సతీష్ దివ్యాంగుడు, ప్రైవేటు ఉద్యోగం చేస్తూ ప్రభుత్వ ఉద్యోగం కోసం ప్రయత్నం చేస్తున్నాడు.తనకు మంచి ఉద్యోగం లేకపోవడంతో పాటు దివ్యాంగుడు కావడంతో పెళ్లి సంబంధా లు రావడంలేదని,పెళ్లి కావడం లేదని కొన్ని రోజులుగా బాధపడుతూ జీవితంపై విరక్తి చెంది శనివారం తన ఇంటి వెనక గడ్డి మందు తాగి వాంతులు చేసుకుంటుండ గా గమనించిన అతని తండ్రి నర్సయ్య వెంటనే సతీష్ ను చికిత్స నిమిత్తం మహబూబాబాద్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతి చెందినట్లు తెలిపారు.మృతుని తండ్రి నర్సయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ క్రాంతి కిరణ్ తెలిపారు.

# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చిత్రలేఖనం,వ్యాసరచన పోటీలు



కేసముద్రం, జనవరి 18, మేజర్ న్యూస్ (సూర్య): జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ విద్యార్థులకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శనివారం చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ సదయ్య మాట్లాడుతూ.. రోడ్డు భద్రత సూచనలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించ వచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్, ఉపాధ్యాయులు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి



కేసముద్రం,జనవరి 18, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మున్సిపల్ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఎంసిపిఐ యు పార్టీ మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అసైన్డ్ భూములకు,పోడు భూములకు రాష్ట్ర ప్రభుత్వం పట్టాలు ఇవ్వాలని రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించా రు.ఈ సమావేశమునకు అధ్యక్షులుగా పట్టా రావలసిన రైతు కంచు రమేష్ వ్యవహరించడం జరిగింది.ఈ సందర్భంగా ఎంసీపీఐయు పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగ సంక్షేమమే మా ధ్యేయమని చెప్పుకుంటూ కాలం వెళ్ళదిస్తుందని, సంవత్సరాల తరబడి భూములు సాగు చేసుకుంటున్నా అసైన్డ్ భూములకు,పోడు భూములకు పట్టాలు ఇవ్వకుండా కాలయాపన చేయడం,దీని మూలంగా వారికి రావలసిన ప్రభుత్వ పథకాలు రైతు భరోసా, రైతు బీమా,రుణమాఫీ చివరకు యూరియా కూడా వచ్చే పరిస్థితి లేక అనేక మంది రైతులు నానా ఇబ్బంది పడుతున్నారని, అయినప్పటికీ ప్రభుత్వానికి రైతాంగ ఇబ్బందులు ఏమీ పట్టడం లేదని దుయ్య బట్టారు.ఇప్పటికైనా ప్రభుత్వం అట్టిభూము లకు పట్టాలు ఇవ్వాలని లేనియెడల దశలవారీగా సమరశీల పోరాటాలు చేపడతామని కంచ వెంకన్న తెలిపారు.సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు ఏఐకేఎస్ జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు బొబ్బల యాకుబ్ రెడ్డి,సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు ఆవుల కట్టయ్య లు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం రైతాంగ సమస్యల పట్ల నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తుందని, ఇది రాష్ట్ర ప్రభుత్వానికి తగదని రైతుల భూములకు పట్టాలు లేకపోవడం మూలంగా రైతులకు ఏమైనా కుటుంబానికి ఆపద వచ్చిన అమ్ముకునే పరిస్థితి లేదని, భూమిని నమ్ముకొని బ్రతుకుతున్న రైతాంగ కుటుంబాలు ఇబ్బందులకు గురవుతు న్నారని అన్నారు.రైతుల భూములకు పట్టాల కొరకై ఐక్య ఉద్యమాలకు సిద్ధంగా ఉన్నామని వాళ్ళు తెలియజేశారు.అంబేద్కర్ సంఘం జిల్లా ఉపాధ్య క్షులు మందుల కృష్ణమూర్తి తో పాటు సమావేశంలో పట్టాలు రావలసిన రైతులు పాల్గొన్నవారిలో రవి మంగ్య, వేల్పుల వెంకన్న,జాటోత్ వర్ష, బానోత్ శివ,బట్టు మురళి, భూక్య సురేష్, గుగులోతు బీమా,ఆగే శ్రీను, జి.లక్ష్మణ్,శీఏ భాస్కర్, డి.వెంకన్న పాల్గొన్నారు.

## ఉరివేసుకుని వృద్ధురాలు ఆత్మహత్య

### - కుటుంబానికి భారం కాకూడదనే మనస్తాపంతో నిర్ణయం

బచ్చన్నపేట జనవరి 18 మేజర్ న్యూస్ (సూర్య) తన వయసు పెరగడం వల్ల పనులు చేసుకోలేక, కుటుంబానికి భారం అవుతున్నాననే మనస్తాపంతో ఓ వృద్ధురాలు ఆత్మహత్య చేసుకున్న విషాద ఘటన చిన్నరామంచర్ల గ్రామంలో చోటుచేసుకుంది. అనారోగ్యం, మానసిక ఆందోళనతో ఆమె ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది,గ్రామానికి చెందిన అచ్చిన ఎల్లమ్మ (78) గత కొంతకాలంగా వయసు రీత్యా వచ్చే ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. తన పనులు తాను చేసుకోలేకపోతున్నానని, తన వల్ల కుటుంబ సభ్యులు ఇబ్బంది పడుతున్నారని ఆమె తరచూ దిగులు చెందేవారు. ఈ క్రమంలో ఆదివారం ఉదయం 8:00 గంటల సమయంలో ఇంట్లో ఎవరూ లేని వక్తూసి, హాల్లో ఉన్న దూలానికి తన చీరతో ఉరి వేసుకున్నారు.ఉదయం 11:30 గంటల సమయంలో కుమారుడు అచ్చిన బాల మల్లయ్య ఇంటికి వచ్చి చూడగా, తల్లి విగతజీవిగా కనిపించింది. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. మృతురాలి మానసిక పరిస్థితి సరిగా లేకపోవడం మరియు తనపై తాను పెంచుకున్న ఆవేదనే ఈ మృతికి కారణమని కుటుంబ సభ్యులు ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## తండ్రి మందలించాడని కుమారుడు ఆత్మహత్య

### - బచ్చన్నపేట మండలంలో విషాదం



బచ్చన్నపేట జనవరి18 మేజర్ న్యూస్ (సూర్య) : తండ్రి మందలించాడనే మనస్తాపంతో ఓ యువకుడు చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన బచ్చన్నపేట మండలంలోని ఎద్దుగూడెంలో చోటుచేసుకుంది. పొలం పనుల విషయంలో తండ్రి చేసిన హెచ్చరికలే ఈ అఘాయిత్యానికి కారణమని పోలీసులు తెలిపారు.బచ్చన్నపేట గ్రామ పంచాయతీ పరిధిలోని ఎద్దుగూడెం నివాసి ఎద్దు విగ్నేశ్వర్‌కు ఇద్దరు కుమారులు. శనివారం రోజున విగ్నేశ్వర్ తన భార్య మరియు చిన్న కుమారుడు ఎద్దు అరవింద్ (19) తో కలిసి పొలం పనులకు వెళ్లారు. పని విషయంలో తండ్రి విగ్నేశ్వర్ తన కుమారుడు అరవింద్‌ను అక్కడ మందలించారు.దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన అరవింద్, శనివారం రాత్రి తన వ్యవసాయ బావి వద్దకు వెళ్లాడు. అక్కడ ఉన్న మామిడి చెట్టుకు పశువులను కట్టేసే తాడుతో ఉరివేసుకుని ప్రాణాలు విడిచాడు. ఆదివారం ఉదయం ఈ విషయం వెలుగులోకి రావడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.మృతుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు స్థానిక ఎస్సై ఎస్.కె. హమీద్ తెలిపారు. ఘటనపై దర్యాప్తు ప్రారంభించినట్లు ఆయన పేర్కొన్నారు.

## వాయిద్య కళాకారుల క్యాలెండరు ఆవిష్కరణ

### - ఎస్ఐ రఘుపతి, సర్పంచ్ రమేష్





ఖానాపూర్ జనవరి 18 సూర్య (మేజర్ న్యూస్) : తెలంగాణ బ్యాండ్ వాయిద్య కళాకారుల సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ముద్రించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఖానాపురం ఎస్సై “రఘుపతి” మరియు ఖానాపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ “దాసరి రమేషు ఆధ్వర్యంలో సంఘం యొక్క క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా ఖానాపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచిగా నూతనంగా ఎన్నికైన దాసరి రమేష్ ని తెలంగాణ బ్యాండ్ వాయిద్య కళాకారుల సంఘం తరపున సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్ఐ మరియు సర్పంచ్ మాట్లాడుతూ మీ యొక్క బ్యాండ్ కళాకారులు అందరికీ అందుబాటులో ఉండి ఏ సమస్య వచ్చినా పరిష్కరిస్తామని అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో తెలంగాణ బ్యాండ్ వాయిద్య కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎండి చాంద్ పాషా . రాష్ట్ర కమిటీ సభ్యులు మడిపెద్ది వెంకన్న ,ఖానాపురం మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు , ఉప సర్పంచ్ ఉప్పు రాజు, వార్డు మెంబర్ గుండ్రపల్లి విజయ్ వరంగల్ జిల్లా బ్యాండ్ కళాకారుల సంఘం ప్రధాన కార్యదర్శి పోడేటి రాజు (ట్రైలర్), జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బాబు, ఖానాపురం మండల అధ్యక్షుడు గాదరి మల్లయ్య, మండల ప్రధాన కార్యదర్శి జను జంపయ్య, బ్యాండ్ మాస్టర్లు ఎండి యాకూబ్, మాసాని సంపత్, కాసర్ల గట్టుమల్లు, జెర్రిపోతుల అజయ్, గుగ్గిళ్ళ రాజు, కంది గట్ల వినోద్ , పాల్గొన్నారు.

## గ్రామంలో విద్యుత్తు పునరుద్ధరణ పనులు



కొడకండ్ల, జనవరి 18 మేజర్ న్యూస్ (సూర్య) : గ్రామంలో విద్యుత్తు పునరుద్ధరణ పనులు అన్ని త్వరితగతిన పూర్తిచేయాలని కొడకండ్ల గ్రామ సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ కోరారు. కాలిపోయి ట్రాన్స్ఫార్మర్ లు రేపర్ లు పూర్తి చేయాలని, ఓవర్ లోడ్ సమస్యలను , అదనపు కరెంట్ పోల్స్ ను ఎమ్మెల్యే ద్వారా పరిష్కారం చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. ౨ాం 47 ట్రాన్స్ఫార్మర్ కాలిపోగ్ ఆదివారం దాని స్తనం లో కొత్తది ఏర్పాటు చేశారు. కార్యక్రమం లో సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ మహేంద్ర రెడ్డి, లైన్ మెన్ యాదగిరి, వార్డ్ సభ్యులు అరుణ్ కుమార్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## పల్లా రాజేశ్వర్ రెడ్డిని మర్యాదపూర్వక కలిసిన లింగంపల్లి సర్పంచ్ రాధాకృష్ణారెడ్డి



బచ్చన్నపేట జనవరి 18 మేజర్ న్యూస్ (సూర్య) : జనగామ ఎమ్మెల్యే పళ్ళ రాజేశ్వర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించినా లింగంపల్లి సర్పంచ్ రాధాకృష్ణారెడ్డి అనంతరం వారు ఎమ్మెల్యేతో లింగంపల్లి నుండి కొత్తజాల వరకు నూతన బీటి రోడ్డు మంజూరు చేయించాలని కోరారు మరియు కొత్తజాల సర్పంచ్ లావణ్య ధర్మేందర్ సింగ్ కలిసి రిప్రెసెంటివ్ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో లింగంపల్లి ఉప సర్పంచ్ మేడబోయిన నవీన్, కొత్తజాల వార్డ్ మెంబర్ మొగిలి చంద్రయ్య, మాజీ ఉపసర్పంచ్ ఎండి జలీల్, గ్రామ శాఖ అధ్యక్షుడు చెప్పాల మహిపాల్ పాల్గొనడం జరిగింది.

## నెట్ బాల్ జాతీయ స్థాయి క్రీడాకారులకు అభినందన వెల్లువ



కేసముద్రం,జనవరి 18, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్ర వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో ఇటీవల రాష్ట్రస్థాయి నెట్బాల్ సీనియర్ టోర్నమెంట్ ఛాంపియన్షిప్ జరిగింది.మహబూబాబాద్ జిల్లా జట్టు క్రీడాకారులు రాష్ట్రస్థాయికి ఎంపికై నారు.ఈనెల 11 నుండి 14 వ తారీకు వరకు గచ్చిబౌలి స్టేడియం లో జరిగిన 43వ జాతీయ స్థాయి సీనియర్ నెట్ బాల్ ఛాంపియన్షిప్ పోటీల్లో మహబూబాబాద్ జిల్లా జట్టు క్రీడాకారులు రాష్ట్రస్థాయి సీనియర్ జట్టు తరపున పాల్గొని పంజాబ్ తో తలపడి ద్వితీయ స్థానం కైవసం చేసుకొని సిల్వర్ మెడల్స్ సాధించారు.ఈసందర్భంగా మహబూబాబాద్ జిల్లా నెట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన అభినందన సభలో జిల్లా అధ్యక్షులు వేం వాసుదేవరెడ్డి, ప్రధాన కార్యదర్శి తుమ్మ సురేష్ ఈ ప్రాంత క్రీడాకారులు జన్ను హరీష్, దండు సుమంత్, సోమారపు సందీప్, పవిత్ర ను అభినందించారు. కాగా ఇదే టోర్నమెంట్లో మహబూబాబాద్ జిల్లామహిళల జట్టు తృతీయ స్థానం కైవసం చేసుకోవడం జరిగింది. జాతీయస్థాయి క్రీడాకారులను పుల్ల శ్రీనివాస్ జిల్లా ఉపాధ్య క్షులు, జిల్లా సహాయ కార్యదర్శి కే.రాకేష్ రెడ్డి, కొప్పుల శంకర్, లెంకల సంతోష్ రెడ్డి, శ్రీనివాస్, జి. సదయ్య, చెడుపల్లి ఎలేందర్ తదితరులు అభినందించారు.

# అశోక్ నగర్‌కు ఇళ్ల రిజిస్ట్రేషన్ కరువు

- ఇళ్ల నమోదు ప్రక్రియ (రిజిస్ట్రేషన్) ఇంకేప్పుడు
- అశోక్ నగర్ గ్రామస్తులు ఆవేదన
- అశోక్ నగర్ లో ఎందుకు రిజిస్ట్రేషన్లు కావడం లేదు
- అశోక్ నగర్ గ్రామంలో ఉండడమే గ్రామస్తులు తప్పా



నర్సంపేట జనవరి 18 , సూర్య ( మేజర్ న్యూస్ ) నర్సంపేట నియోజకవర్గంలోని అతి సమీపంలో ఏడు కిలోమీటర్ల దూరంలో ఉన్న అశోక్ నగర్ గ్రామం నియోజకవర్గంస్థాయిలోనే పెద్దదైనటువంటి గ్రామం అశోక్ నగర్, పాకాల సరస్కు అతి సమీపంలో ఉన్నటువంటి గ్రామం, ఏండ్ల తరబడి ఇక్కడ నివసిస్తున్న అశోక్ నగర్ గ్రామస్తులు ఇక్కడ కట్టుకున్న ఇళ్లకు రిజిస్ట్రేషన్లు లేవు, పట్టణనికి దగ్గరగా ఉన్న కూడా ఎందుకు ఈ ఇబ్బందులు, గ్రామంలో చాలా మంది అప్పులయి కూడా ఇల్లు కట్టుకుని ఇబ్బందులు పడుతున్న కూడా ఏ ప్రభుత్వము కూడా పట్టించుకోవడం లేదు, కనీసం ప్రభుత్వ పట్టాలు ఉన్నటువంటి ఇల్లులు లేవు, ప్రభుత్వ పట్టాలు ఉన్నటువంటి పోలాలు లేవు, చేలకలు లేవు ఎందుకు ఈ గ్రామానికి ఇంత కష్టాలు అశోక్ నగర్ గ్రామంలో నివసించడమే ఈ గ్రామస్తులు చేసిన తప్పున, ప్రభుత్వ అధికారులు,లేదా జిల్లా అధికారులు వెంటనే ఈ విషయాన్ని పరిశీలించి అశోక్ నగర్ గ్రామంలో ఉన్నటువంటి ఇళ్లకు రిజిస్ట్రేషన్ చేసే విధంగా చర్యలు చేపట్టాలని గ్రామంలో ఉన్న ఇళ్లకు పట్టాలు ఇప్పించి రిజిస్ట్రేషన్ చేసే విదంగా సౌకర్యం కల్పించాలని గ్రామ కోరారు.

## రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో సీపీఎం పార్టీ అభ్యర్థిని గెలిపించండి

- 23వ సీపీఎం వార్డ్ ముఖ్య కార్యకర్తల సమావేశం
- సిపిఎం పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్



నర్సంపేట జనవరి 18 సూర్య ( మేజర్ న్యూస్) : రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో సీపీఎం అభ్యర్థి ని గెలిపించండని సిపిఎం పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్ అన్నారు,పట్టణంలోని 23వ వార్డ్ సీపీఎం ముఖ్య కార్యకర్తల సమావేశం రాజీవ్ నగర్ కాలనీలో పట్టణ కమిటీ సభ్యులు కలకోట అనిల్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది,ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్ మాట్లాడుతూ జనాభాపరంగా నర్సంపేట మున్సిపాలిటీగా అవతరించిన అందుకు తగిన విధంగా మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వాలు వైఫల్యం చెందుతున్నాయని పట్టణ ప్రజలు సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారని నిలువ నీడ లేక ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకుని దశాబ్దాల తరబడి నివాసం ఉంటున్న పట్టించుకునే నాధుడే లేడని ప్రభుత్వ పథకాలు గత 10 సంవత్సరాలలో అధికార పార్టీ అందాయి తప్ప అర్హులకు చెందడం లేదని ఇలాంటి పరిస్థితుల్లో పట్టణ ప్రజా సమస్యలపై అవగాహన పరిష్కరించాలని చిత్తశుద్ధి కలిగిన అభ్యర్థులను మున్సిపాలిటీ ఎన్నికల్లో కౌన్సిలర్ గా ఎన్నుకోవాలని ఈ క్రమంలో సీపీఎం పట్టణ సమస్యలపై నిరంతరం పోరాడుతూ పరిష్కారానికి ప్రయత్నిస్తుందని ఈ మున్సిపల్ ఎన్నికల్లో 23 వార్డులో సీపీఎం అభ్యర్థినీ ఆదరించి గెలిపించాలని కార్యకర్తలు అందుకు అనుగుణంగా కృషి చేయాలని కోరారు.ఈ సమావేశంలో కలకోటి పుష్పలీల, జగన్నాథం కార్తీక్, తాళ్ల పెల్లి రాజు, పులిచేరు సాంబయ్య, పాలకుర్తి మధు, నేరెల్లి వెంకటేష్, దాసరి కర్ణాకర్,మౌనిక, వరకల కరుణ, వాసం సురేశ్, కంజార్ల యశోద, గోనె ఇంద్ర, గొర్రె వనిత, కలకోటి మల్లికాంబ, మేరకుర్తి రమేష్, పైసా ప్రభాకర్, పాశం శ్రీలత తదితరులు పాల్గొన్నారు

## హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

- బిఆర్ఎస్ గెలిపే లక్ష్యంగా పనిచేయాలి
- డోర్నకల్ మాజీ శాసనసభ్యులు రెడ్యా నాయక్



మరిపెడ,జనవరి 18,మేజర్ న్యూస్(సూర్య):ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని డోర్నకల్ మాజీ శాసనసభ్యులు రెడ్యా నాయక్ అన్నారు.ఆదివారం మరిపెడ మున్సిపాలిటీ లోని పలు వార్డులల్లో పర్యటించి సన్నహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ లో జరిగే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలను దిశా నిర్దేశం చేసారు. మహిళలకు ఇస్తామన్న మహాలక్ష్మి పథకం ఎక్కడ అని ప్రశ్నించారు.అలాగే కళ్యాణ లక్ష్మి తో పాటు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చారని ఏ ఒక్కరికైనా వచ్చిందా అని ఆయన అన్నారు.రెండేళ్ల పాలనలో ఎలా ఉందో ప్రజలే నిర్ణయించి ఓటెయ్యాలని, అధికారం కోసం అమలు కాని హామీలను ఇచ్చి ప్రభుత్వంలో వచ్చిందన్నారు. మరిపెడ పట్టణాన్ని అభివృద్ధి చేయాలన్న దృఢ సంకల్పంతో పురపాలక కేంద్రంగా ఏర్పాటు చేసి కోట్లాది నిధులు మంజూరు చేసే సుస్థిరమైన ప్రగతి సాధించేలా కృషి చేసినట్లు తెలిపారు.పట్టణ కేంద్రంలో వంద పడకల ఆసుపత్రి మంజూరు చేయించి ఆనాటి వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావుతో శంకుస్థాపన చేయించినట్లు పేర్కొన్నారు.మరిపెడ సబ్ కోర్టు మంజూరు చేసి స్థల పరిశీలిన చేశామన్నారు. అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి అభివృద్ధి లక్ష్యంగా పనిచేశానని స్పష్టం చేశారు. డోర్నకల్ పరాయి పాలనలో అన్ని వర్గాలలో వెనుకబాటుకు గురవుతుందని ఇది తనకి ఎంతో ఆవేదన కలిగిస్తుంది అన్నారు.రానున్న పురపాలక ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి మన పాలన మనం చేసుకుందామని ఓటర్లను అభ్యర్థించారు. అందుబాటులో ఉండేది అభివృద్ధి చేసేది ఎవరో ప్రజలు ఆలోచన చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు,ఒడిసిఎంఎస్ మాజీ చైర్మన్ కుడితి మహేందర్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు ఉప్పల నాగేశ్వరరావు,మాజీ ఎంపీపీ గుగులోత్ వెంకన్న, బిఆర్ఎస్ జిల్లా నాయకులు గుగులోతు రాంబాబు,తేజావత్ రవీందర్,ఉగ్గంపల్లి సర్పంచ్ అయుబ్ పాషా,పానుగోతు వెంకన్న, సయ్యద్ లతీఫ్ దిగజర్ల శ్రీనివాస్,జాటోతు బాలాజీ,మాచర్ల భద్రయ్య, వస్త్రం,ఎల్వి వెంకన్న,నరేష్, గుగులోతు తిరుపతి,కిషన్, టిఆర్ఎస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు

## సర్పంచులను సన్మానించిన ఎస్సై గోవర్ధన్



నల్లబెల్లి, జనవరి 18, మేజర్ న్యూస్ సూర్య, నల్లబెల్లి మండలంలోని కన్నరావుపేట గ్రామ సర్పంచ్ పల్నాటి మూర్తిని నల్లబెల్లి ఎస్సై వి. గోవర్ధన్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి, శాంతి భద్రతల పరిరక్షణలో సర్పంచ్ చేసిన కృషిని ఎస్సై అభినందించారు. పరస్పర సహకారంతో గ్రామ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొండ రవి, మామిడి చెట్టు రవి, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు

## నందమూరి తారకరామారావు గారికి 30 వ వర్ధంతి నివాళి



జనగామ జిల్లా. ప్రతినిధి జనవరి 18 మేజర్ న్యూస్): తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు కొత్తపల్లి సమ్మయ్య గారి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు. నందమూరి తారక రామారావు గారికి 30 వర్ధంతి సందర్భంగా జనగామ చౌరస్తాలో వారి చిత్రపటానికి పూలమాలతో నివాళు లర్పించడం జరిగింది. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు జేరిపోతుల కుమార్ ఆకుల దుర్గాప్రసాద్ పరకాల శ్రీనివాస్ గౌడ్ తోకల సుందర్ తదితర నాయకులు పాల్గొన్నారు

## అమావాస్య సందర్భంగా కాలబైరవ పూజలు





జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి జనవరి 18 మేజర్ న్యూస్): జనగాం పట్టణంలో సాయి నగర్‌లోని కాలభైరవ దేవస్థానంలో అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించగా, స్వామివారికి కూష్మాండ ద్వీప దర్శనం అత్యంత వైభవంగా జరిగింది. ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకొని స్వామివారి సేవలో పాల్గొన్నారు.కూష్మాండ ద్వీప దర్శనం అనంతరం స్వామివారి ఆశీర్వాదంతో సొంటెడ్డి మల్లారెడ్డి గారి దంపతులు ఏర్పాటు చేసిన అన్నప్రసాద కార్యక్రమంలో భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. చిన్నపిల్లల నుంచి వృద్ధుల వరకు భక్తులందరూ అన్నప్రసాదాన్ని స్వీకరించినరు. ఈ కార్యక్రమం సాయి నగర్ కాలనీవాసుల ఐక్యతను, భక్తి భావాన్ని చాటిందని భక్తులు అభిప్రాయపడ్డారు.అమావాస్య పర్వదినం సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాలతో ఆలయ ప్రాంగణం భక్తులతో కళకళలాడింది. కాలభైరవ స్వామివారి కృపతో తమ కుటుంబాల్లో శాంతి, సుఖసంతోషాలు నిలవాలని భక్తులు ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు, యువకులు, మహిళలు సమిష్టిగా పాల్గొని అన్నప్రసాద కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.